జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన దినపత్రికలో మంత్లీ అడ్వర్టైజ్‌మెంట్స్
4x5. Rs. 13,000/- p.m.
8x10. Rs. 24,000/- p.m.
12x10. Rs. 36,000/- p.m.
5 లైన్ల క్లాసిఫైడ్ యాడ్ రూ.5000/- p.m.
Quarter Page (16x20) Ad (1st Page) Rs. 96,000/- p.m.
Contact : 8886022523, 9000621111, 9948725373

సంపుటి 7 సంచిక 291 | హైదరాబాద్, డిసెంబరు 31 ఆదివారం 2023 | 8 పేజీలు | వెల : 5.00

# ఏపీలో మరో సంచలనం

## స్నేహ గ్రూప్ అధినేత డాక్టర్ కటికల శివ భాగ్య రావు కొత్త రాజకీయ పార్టీ....

## 9 ప్రగతి వరాలు 12 గ్యారంటీలతో మేనిఫెస్టో..

## అవినీతి రహిత రాష్ట్ర మే లక్ష్యం

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మరో సంచలనం స్నేహ గ్రూవ్ అధినేత మాజీ ఐఆర్ఎస్ అధికారి డాక్టర్ కటికల శివ భాగ్య రావు కొత్త పార్టీని పెడుతున్నట్లు ప్రకటించారు "ఆల్ తెలుగు ప్రజా పార్టీ" పేరుతో పార్టీని శనివారం హ్యాపీ రిసార్ట్స్ లో ఆంధ్రప్రదేశ్ నలుమూలల నుంచి భారీగా తరలివచ్చిన పార్టీ క్యాడర్స్ హర్షద్వానాల మధ్య పార్టీ మేనిఫెస్టో ను ఆవిష్కరించారు.





- అట్టహాసంగా ప్రారంభమైన ఆల్ తెలుగు ప్రజా పార్టీ ఆవిర్భావ సభ
- పాలనలో పారదర్శకత, అధికార యంత్రాంగం లో జవాబు దారీ తనం
- కక్షా రాజకీయాలు అంతం, సంక్షేమం, అభివృద్ధితో పాలన
- అందిరికీ ఉచితం విద్య, వైద్యం. నిరుపేద రైతుకు 3ఎకరాల భూమి
- నైపుణ్య శిక్షణ ఇచ్చి " మేడ్ ఇన్ ఆంధ్ర" కుటీర పరిశ్రమలకు ప్రోత్సాహం
- ఆర్థిక సమానత్వం కోసం పేదల కార్పొరేషన్ ఏర్పాటు
- పార్టీ ఆవిర్భావ సభ రోజే పెద్ద ఎత్తున చేరికలు...
- పార్టీకి మద్దత్తు ప్రకటించిన 94 కులాల రాష్ట్రసంఘాలు...







ప్రజాపాలన బ్యూరో , డిసెంబర్30 , విజయవాడ. :ఆంధ్రప్రదేశ్ ను అవినీతి రహిత రాష్ట్రంగా దేశంలో నిలబెట్టడం కోసం, ప్రజాపాలన, సుపరిపాలన అందించడం కోసం ఆల్ తెలుగు ప్రజా పార్టీ ఉద్భవించిందని,విద్య, వైద్యం, న్యాయం ప్రజలకు ఉచితంగా అందించే లక్ష్యంగా పార్టీ ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కటికల శివభాగ్య రావు అన్నారు. శనివారం మంగళగిరి ,ఈ ఆవిర్భావ సభలోప్రముఖ సామాజిక వేత్తలు కలిదిండి విశ్వనాధ రాజు,ద్రవిడ దేశం పార్టీ అధినేత వి.కృష్ణారావుయాదవ్, స్నేహ క్లబ్ గవర్నర్ కె వి లు, కార్యక్రమ చైర్మన్ కందుల చందు యాదవ్, బి. రాజేశ్వరరావు, నమ్మి అప్పారావు యాదవ్ , క్రమశిక్షణ చైర్మన్ దాసరి కేశవులు , ఏపీ వైస్ ప్రెసిడెంట్ కటికల రవికుమార్ , ఏపీ స్టేట్ ప్రెసిడెంట్ కరిముల్లా , ముఖ్య అతిథులుగా పాల్గొనగా పార్టీ ఆవిర్భావ ప్రకటన ముందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కటికల శివ భాగ్యారావు తెలుగు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నియంత పాలన కొనసాగుతోందన్న ఆయన తమ పార్టీ అధికారంలోకి వస్తే సామాన్యుడికి భద్రత కల్పిస్తూ , స్వేచ్ఛ రాజకీయాలను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. నేడు రాష్ట్రంలో ఒకరిపై మరొకరు కక్ష్య పెంచుకుని రాజ్యాంగ వ్యవస్థ లను నిర్వీర్యం చేస్తున్నారని తమ పార్టీ ఇలాంటి చర్యలకు వ్యతిరేకమని అన్నారు. కక్షా రాజకీయాలు అంతం చేసి , సంక్షేమం, అభివృద్ధి తో ఆధునిక ప్రజాస్వామ్యం నిర్మాణం కోసం ఆల్ తెలుగు ప్రజాపార్టీ పనిచేస్తుందని పేర్కొన్నారు. పేదలు,మధ్య తరగతి ప్రజలు తమ సంపాదనలో మూడవ వంతు ఆరోగ్యం , ఆసుపత్రులకు ఖర్చు చేస్తున్నారని వీరిని ఆదుకోవడం కోసం అందిరికీ ఉచిత విద్య, వైద్యం అందించడం జరుగుతుందని తెలిపారు. చిన్న చిన్న వ్యాధులకు ప్రాథమిక వైద్యశాల, శస్త్రచికిత్సలకు జిల్లా ప్రధాన వైద్యశాలలను దాటి వెళ్ళవలసిన అవసరం లేకుండా అన్ని సదుపాయాలను పెంచడం, ప్రతి జిల్లా కేంద్రంలోను నిమ్స్ వంటి వైద్యశాలలను ఏర్పాటు చేయడం కోసం కృషి చేస్తామన్నారు. అదేవిధంగా యువత కు నైపుణ్యం శిక్షణ ఇచ్చి " మేడ్ ఇన్ ఆంధ్ర" గా కుటీర పరిశ్రమల ప్రోత్సాహించడం వలన నిరుద్యోగం తగ్గి ప్రతి కుటుంబం లో ఆర్థిక స్వేచ్ఛ ఉంటుందని పేర్కొన్నారు. ఆర్థిక సమానత్వం కోసం పేదల కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.

(మిగతా 3లో..)

### ఆల్ తెలుగు ప్రజాపార్టీ లో చేరిన ప్రముఖ

### సామాజిక వేత్త కలిదిండి విశ్వనాథ్ రాజు...

అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఏర్పాటైన ఆల్ తెలుగు ప్రజాపార్టీ విధి విధానాలు నచ్చి, మెచ్చి ఆ పార్టీలో చేరుతున్నట్లు ప్రముఖ సామాజిక వేత్త కలిదిండి విశ్వనాథ్ రాజు తెలిపారు. పార్టీ ఆవిర్భావ సభలో పార్టీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కటికల శివ భాగ్యారావు,విశ్వనాథ్ రాజును పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ శివ భాగ్యారావు అందరి సంక్షేమం కోసం తపిస్తారని, ఆయన ఆధ్వర్యంలో పేద ప్రజలకు న్యాయం జరుగుతుందన్న భావనతోనే పార్టీలో చేరుతున్నట్లు ఆయన తెలిపారు. విద్యావంతులైన వారు ఆల్ తెలుగు ప్రజాపార్టీలో చేరి పేదల, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్న శివ భాగ్యారావు వెంట నడవాలని పిలుపునిచ్చారు.




## ఇక నుంచి తండాలో కూడా ప్రభుత్వ పాఠశాల..

### సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం..



హైదరాబాద్: తెలంగాణలోని పంచాయతీల్లో బడి ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. బడి లేని పంచాయతీ తెలంగాణలో ఉండొద్దని హైదరాబాద్లోని సచివాలయంలో శనివారం జరిగిన విద్యాశాఖ సమీక్షలో అన్నారు. 'రాష్ట్రంలో ఎంత చిన్న గ్రామమైన, మారుమూల తాండా అయినా తప్పకుండా ఒక ప్రభుత్వ పాఠశాల ఉండాల్సిందే అని సూచించారు. ఏ ఒక్క బాలుడు గానీ, బాలిక గానీ చదువుకై ఇతర గ్రామాలకు, పట్టణాలకు పోయే పరిస్థితి ఉండొద్దన్నారు. విద్యార్థులు లేరనే నెపంతో మూసివేసిన అన్ని పాఠశాలను తెరిపించాలని ఆదేశించారు. (మిగతా 2లో..)

## పదో తరగతి పరీక్షల షెడ్యూల్ విడుదల..



హైదరాబాద్: తెలంగాణలో పదో తరగతి పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. శనివారం (డిసెంబర్ 30) సాయంత్రం విద్యాశాఖ ఎస్ఎస్సీ పరీక్షల పూర్తి షెడ్యూల్‌ను రిలీజ్ చేసింది. ముందు అనుకున్నట్లుగానే మార్చి 18 నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఏప్రిల్ 2 వరకు ఎగ్జామ్స్ జరగనున్నాయి. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ మేరకు తెలంగాణ బోర్డు ఆఫ్ సెంకడరీ ఎడ్యుకేషన్ శనివారం పదో తరగతి పరీక్ష షెడ్యూల్‌ను విడుదల చేసింది. తొలిరోజు అంటే మార్చి 18న ఫస్ట్ లాంగ్వేజ్ (తెలుగు, కాంపోజిట్ కోర్సు) పరీక్ష జరగనుంది. మార్చి 19న సెకండ్ లాంగ్వేజ్ పరీక్ష నిర్వహిస్తారు. మార్చి 21న థర్డ్ లాంగ్వేజ్ (ఇంగ్లిష్) పరీక్ష ఉంటుంది. మార్చి 23న మ్యాథమేటిక్స్ (గణితం), మార్చి 26న సైన్స్ పేపర్ 1 (ఫిజిక్స్), (మిగతా 2లో..)

## ప్రజాపాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి



మధిర డిసెంబర్ 29 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డ్ షాదీ ఖానా నందు వార్డ్ కౌన్సిలర్ వంకాయపాటి నాగేశ్వరావు ఆధ్వర్యంలో ప్రజాపాలన కార్యక్రమమును ప్రారంభించినమున్సిపల్ చైర్పర్సన్ మొండితోక లత ఈ సందర్భంగా మాట్లాడుతూ మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, గృహజ్యోతి, చేయూత ఐదు గ్యారెంటీ పథకాలకి సంబంధించి అర్హులైన పేదల నుండి ఒకే దరఖాస్తు ద్వారా దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుంది, కావున 14వ వార్డు ప్రజలు ఈ కార్యక్రమమును సద్వినియోగం చేసుకోగలరని తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో కో ఓప్షన్ సభ్యులు భరణి మునిసిపల్ కమీషనర్ రమాదేవి , కపిల్ వాయి జగన్మోహన్ వార్డ్ కౌన్సిలర్ వంకాయలపాటి నాగేశ్వరావు బాబు సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆళ్ల కృష్ణ డీలర్ నరసింహారావు,వార్డ్ ఆఫీసర్స్, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ ఫీల్డ్ హైవే రైతుల సమస్యలపై కిషన్ మోర్చా ఆధ్వర్యంలో ఆర్డీవోకు వినతిపత్రం



ఎర్రుపాలెం డిసెంబర్ 29 ప్రజాపాలన ప్రతినిధి ఎర్రుపాలెం తాసిల్దార్ కార్యాలయంలో ఆర్డీవోని కలిసి కిషన్ మోర్చా ఆధ్వర్యంలో రైతుల సమస్య పరిష్కారంఎర్రుపాలెం మండలం లోని ఎమ్మార్వో కార్యాలయంలో నాగపూర్ టు అమరావతి గ్రీన్ ఫీల్డ్ హైవే విషయం మీద రేమిడిచర్ల పెగలపాడు ఎర్రుపాలెం రైతులు యొక్క సమస్య మీద కిసాన్ మోక్ష ఆధ్వర్యంలో ఆర్డీవో కలిసి వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చాకార్యవర్గ సభ్యులు నూతక్కి నరసింహారావు జిల్లా దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి దేవరకొండ కోటేశ్వరావు కిసాన్ మోర్చా కార్యదర్శి పుప్పాల చంద్రమౌళి రైతులు సామినేని చెన్నకేశవరావు భుజంగరావు ఎలమందల శివ నారాయణ గజ్జల నాగమల్లేశ్వరరావు ధనాకుల అంజయ్య ఎలమందల సత్యనారాయణ సామినేని గిరిధర్ కొండపాటి సుబ్బారావు రాధాకృష్ణ సాయిరాం మొదలగున్నారు పాల్గొన్నారు.

## డివిజన్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సెక్రెటరీ ఎంపిక




మధిర డిసెంబర్ 30 ప్రజాపాలన ప్రతినిధి డివిజన్ పరిధిలో ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సెక్రటరీ ఎంపికఈరోజు స్థానిక శ్రీనిధి స్కూలు లో డివిజన్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం జరిగింది ఈ సమావేశంలో మధిర డిజన్ ప్రైవేట్ స్కూల్స్ క్రొత్త కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది.ప్రెసిడెంట్గా బి. అంజన బాబును శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ కార్యదర్శిగా బి. సూర్యనారాయణశ్రీ భాస్కర స్కూల్, మీనవోలుట్రెజరర్ గా కాంతాల. శ్రీనివాసరావు శ్రీ సాయి గీత స్కూల్, మర్లపాడునుసభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ డివిజన్ పరిధిలో ప్రైవేటు స్కూల్ యాజమాన్యాలు అందర్నీ కలుపుకుంటూ వారి సమస్యలపై ప్రభుత్వం తీసుకున్న అండగా ఉంటామని వారు తెలిపారు ఈ కార్యక్రమ పర్యవేక్షణకు జిల్లా ప్రైవేట్ స్కూల్ అధ్యక్షుడు కాంతారావు కార్యదర్శి వెంకటేశ్వరావు సత్తుపల్లి మరియు డివిజన్ ప్రైవేట్ స్కూల్స్కరస్పాండెంట్స్ పాల్గొన్నారు.

### శాంతిఖని గనిలో పదవీ విరమణ కార్మికులకు సన్మానం



మంచిర్యాల టౌన్, డిసెంబర్ 30, ప్రజాపాలన : పదవీ విరమణ కార్మికులకు శనివారం రోజున బెల్లంపల్లి పట్టణంలోని శాంతిఖని గనిలో పదవీ విరమణ పొందిన కార్మికులు అగ్గు ఎర్రయ్య ఎమ్.జె.డబ్ల్యూ, బి.కరుణాకర్ పంప్ ఆపరేటర్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ సంజయ్ కుమార్ సిన్హా, రక్షణ అధికారి పి. రాజు, పిట్ ఇంజనీర్ రాంబాబు, బీఎం ఇంఛార్జి ముస్తఫా, ఇంజనీర్ సైదులు, సంక్షేమ అధికారి సత్యనారాయణ, ఏఐటీయూసి పిట్ సెక్రటరీ దాసరి తిరుపతి గౌడ్, దాగం మల్లేష్ ,నాయకులు, గని అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

## గోదావరి ఎఫ్.పి.ఓ. రైస్ స్టోర్స్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా అదనపు పాలనాధికారి (స్థానిక సంస్థలు) బి. రాహుల్**



మంచిర్యాల బ్యూరో, డిసెంబర్ 30, ప్రజాపాలన : గోదావరి ఎఫ్.పి.ఓ. రైసిస్టోర్స్ లో నాణ్యమైన జైశ్రీరామ వడ్లను రైతుల నుండి సేకరించి ఎక్కువ పాలిష్ లేకుండా ధాన్యాన్ని మిల్లింగ్ చేసి కల్తీ లేకుండా తక్కువ ధరకు బియ్యం అందించడం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు పాలనాధికారి (స్థానిక సంస్థలు) బి. రాహుల్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేసిన గోదావరి ఎఫ్.పి.ఓ. రైస్ స్టోర్ను జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బి. శేషాద్రి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి నరేందర్లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు పాలనాధికారి మాట్లాడుతూ జిల్లాలోని మహిళా సంఘాలతో భీమారం, జైపూర్ మండలాలలో గోదావరి రైతు ఉత్పత్తిదారుల సంఘం ఏర్పాటు చేసిన రైతుల నుండి నాణ్యమైన జైశ్రీరామ వడ్లను సేకరించడం జరిగిందని తెలిపారు. ఇట్టి ధాన్యాన్ని ఎక్కువ పాలిష్, కల్తీ లేకుండా గోదావరి రైతు ఉత్పత్తిదారుల సంఘం సభ్యుల పర్యవేక్షణలో మిల్లింగ్ చేయడం జరిగిందని, క్వింటాల్కు 5 వేల 800 రూపాయల ధరతో ఎలాంటి లాభాపేక్ష లేకుండా విక్రయ కేంద్రం విక్రయించేందుకు నిర్ణయించడం జరిగిందని తెలిపారు. విక్రయ కేంద్రం నుండి ఇతర ప్రాంతాలకు సరఫరా చేయడానికి అదనపు రవాణా చార్జీలతో సౌకర్యం కల్పించడం జరిగిందని, బియ్యం కావలసిన వారు 9652004886, 7337488828, 9121103856 నంబర్లలో సంప్రదించవచ్చని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, విక్రయ కేంద్రం నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో న్యూ ఇయర్ వేడుకలు నిర్వహించుకోవాలి: షాబాద్ సిఐ యాదయ్య



ప్రజాపాలన న్యూస్ షాబాద్: నూతన సంవత్సర వేడుకలు జిల్లా ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి నూతన సంవత్సర వేడుకల సందర్భంగా పిల్లలు,పెద్దలు, యువత ఎంతో ఉత్సాహంగా, అధిక సంఖ్యలో పాల్గొంటారని, జిల్లా పరిధిలో ఎలాంటి అవాంచనీయ సంఘ టనలు జరగకుండా అన్ని రకాల భద్రత పరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.అదే విధంగా ట్రాఫిక్, షి టీమ్స్,పెట్రో లింగ్ వంటి ప్రత్యేక పోలీసుబృందాలనిఘా ఉంటుందని నియోజక వర్గ ప్రజలుబాధ్యత మరిచి వ్యవహరించ రాదనిపోలీస్ అధికారు లకు సహకరించాలని విజ్ఞప్తిచేశారు.బార్లు,వైన్ షాపులు నిర్దేశిత సమయంలోపు మూసి వేయాలని,మైనర్లకు మద్యం అమ్మే దుకాణ దారుల పై కఠినచర్య లు ఉంటాయని హెచ్చరించారు.రోడ్లపై నిర్లక్ష్యంగా అధిక వేగం తో, పెద్దశబ్దాలు చేస్తూ వాహనాలు నడుపు తూ ఇతర సామాన్య జనాలకు ఇబ్బందులు కలిగే విధంగా విహరించ రాదన్నారు.31నాటి సాయంత్రం నుంచే డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వ హించడంజరుగుతుందని, మైనర్లకు వాహనాలు ఇచ్చే వాహన యజమానుల మీద కఠినచర్యలు తీసుకుం టామనిహెచ్చరించారు.గడిచిన సంవత్సరం నుంచి కొత్తపాఠాలు చేర్చుకొని,కొత్త ఆశలతో నూతనసంవత్సరం 2024లోకి అడుగు పెట్టాలని,వివాదాలకు తావులేకుండా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని జిల్లా ప్రజలను కోరారు.

## వికలాంగుల కోసం ప్రత్యేకమైన కౌంటర్లు ఏర్పాటు చేయాలి



కుత్బుల్లాపూర్, (ప్రజాపాలన) : వికలాంగుల కోసం ప్రత్యేకమైన కౌంటర్లు ఏర్పాటు చేయాలని సూరారం డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా దరఖాస్తు స్వీకరణ కేంద్రాలను సూరారం డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ సందర్శించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ చాలా సెంటర్లలో ఏర్పాటు వసతులు సరిగ్గా లేకపోవడం పై అదే విధంగా చాలా సెంటర్లలో మెట్లు ఎత్తుగా ఉన్న కారణం వలన వృద్ధులకు , వికలాంగుల కోసం ప్రత్యేకమైన కౌంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు అనిల్ , ముకుంద రావు , ప్రసాద్ నాయుడు , రవితేజ , యుగంధర్ , అశ్వక్ , ఎల్లేష్ , గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తుల స్వీకరణలో ఇబ్బందులు లేకుండా చేపట్టాలి

**జిల్లా ప్రజా పాలన ప్రత్యేక అధికారి ఎం.ప్రశాంతి**



ఆసిఫాబాద్ జిల్లా డిసెంబర్ 30 (ప్రజాపాలన,ప్రతినిధి) : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా 6 గ్యారెంటీల పథకాలకు ప్రజలు అందించే దరఖాస్తుల స్వీకరణ లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజా పాలన ప్రత్యేక అధికారి ఎం. ప్రశాంతి అన్నారు. శనివారం జిల్లాలోని కెరమెరి మండలం మోడి, ఆసిఫాబాద్ మండలం అడ, ఆసిఫాబాద్ గ్రామపంచాయతీలను కొనసాగుతున్న "ప్రజా పాలన" కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి ప్రశాంతి మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమంలో అర్హులైన లబ్ధిదారులు చేసుకుంటున్న దరఖాస్తుల స్వీకరణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రజాపాలన 6 గ్యారంటీల ఫలాలను అందించేందుకు గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీల వారీగా పూర్తి స్థాయి చర్యలు చేపట్టడం జరిగిందని, "జనవరి 6, 2024 వరకు ప్రజా పాలన" కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దరఖాస్తు ఫారముతో పాటు ఆధార్ కార్డు, తెల్లరేషన్ కార్డు జతపరచాలని, దరఖాస్తుదారునికి తప్పనిసరిగా రశీదు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి ఉమర్ హుస్సేన్, కెరమెరి జెడ్ పి టి సి ద్రుపదబాయి, మహేందర్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్మెంట్ దరఖాస్తు గడువు పెంచాలి

**ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు చిప్పకుర్తి శ్రీనివాస్**



మంచిర్యాల టౌన్, డిసెంబర్ 30, ప్రజాపాలన : ఈనెల 31వ తేదీతో ముగియనున్న ఫీజు రీయింబర్స్మెంట్ దరఖాస్తు గడువు తేదీని పొడగించి, పెండింగు స్కాలర్షిప్ లను విడుదల చేయాలని ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు చిప్పకుర్తి శ్రీనివాస్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలా మంది విద్యార్థులు ఇంకా దరఖాస్తులు ఫ్రెష్, రెన్యువల్ చేసుకోలేదని,కొన్ని పి జి స్థాయి కోర్సులకు ఇంకా కౌన్సిలింగ్ పూర్తి కాలేదని ఈ విషయాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం దరఖాస్తు తేదీని పొడగించాలని అన్నారు. గత రెండు సంవత్సరాలుగా విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ లు పెండింగులో ఉన్నాయని వాటిని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు రేగుంట క్రాంతి, సల్మాన్,నరేష్ లు పాల్గొన్నారు.

## ఇక నుంచి తండాలో కూడా ప్రభుత్వ పాఠశాల..

(మొదటి పేజీ తరువాయి)

ఎంతమంది పిల్లలున్నా ప్రభుత్వ పాఠశాలను నడపాల్సిందే' అని రేవంత్ రెడ్డి నిర్ణయించారు. దీనికోసం వెంటనే మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయులను భర్తీకి చర్యలను తీసుకోవాలని రేవంత్ రెడ్డి అధికారులకు తెలిపారు. రాష్ట్రంలో ఉన్న ఉపాధ్యాయ కాళీలను భర్తీ చేయడానికి డీఎస్సీ నిర్వహించేలా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మన ఊరు, మన బడి కార్యక్రమంలో జరిగిన పనుల పురోగతిని సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఇంకా మిగిలిపోయిన పనులన్నింటినీ పూర్తి చేసి, రాష్ట్రంలోని అన్ని పాఠశాలలను ఉత్తమ పాఠశాలలుగా తీర్చిదిద్దాలన్నారు. ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీలలో ఉన్న అవాంతరాలపై దృష్టిసారించాలని సీఎం రేవంత్ చెప్పారు. బదిలీల అంశంలో ఉన్న అవాంతరాలను, అభ్యంతరాలను అధిగమించడానికి ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులతో చర్చలు జరపాలని, ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని సూచించారు. విద్యాలయాలకు విద్యుత్తు బిల్లులకు సంబంధించి కేటగిరి మార్పునకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. విద్యాలయాలకు వ్యాపార, పారిశ్రామిక కేటగిరి కింద బిల్లులు వసూలు చేయడంపై తగిన ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలన్నారు. పాఠశాలల్లో స్వీపర్లు, పారిశుద్ధ్య కార్మికులను ఏర్పాటుచేయడానికి ఉన్న మార్గాల అన్వేషించాలన్నారు.

ఉమ్మడి జిల్లాకో స్కిల్ యూనివర్సిటీ..

రాష్ట్రంలోని పది ఉమ్మడి జిల్లాల్లో స్కిల్ యూనివర్సిటీలను ఏర్పాటు చేస్తున్నట్టు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. నేడు నిర్వహించిన ఉన్నతస్థాయి సమావేశానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నత విద్య మండలి చైర్మన్ ప్రో.లింబాద్రి, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, పాఠశాల విద్యా శాఖ దేవసేన, సి.ఎం.ఓ అధికారులు శేషాద్రి, షా-నవాజ్ కాసీం తదితర అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రారిశ్రామిక అవసరాలకు కావాల్సిన నైపుణ్యాన్ని అందించేలా యూనివర్సిటీలుండాలన్నారు. వీటిలో ఉపాధి ఆధారిత స్వల్పకాల, దీర్ఘ కాల కోర్సులను ప్రవేశ పెట్టాలని పేర్కొన్నారు. ఈ విషయంలో గుజరాత్, హర్యానా, రాజస్థాన్, ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో ఉన్న ఈ విధమైన స్కిల్ యూనివర్సిటీలని అధ్యయనం చేయాలన్నారు. కొడంగల్ నియోజకవర్గంతోపాటు తొమ్మిది జిలాల్లో ఈ స్కిల్ యూనివర్సిటీలను ఏర్పాటు చేయాలన్నారు. ఇందుకుగాను, విద్యా శాఖ, పరిశ్రమల శాఖ, కార్మిక శాఖల కార్యదర్శులతో ప్రత్యేక కమిటీ వేసి తగు ప్రతిపాదనలను సమర్పించాలని సీఎస్ ను ఆదేశించారు. ఈ సందర్భంగా బాసరలోని రాజీవ్ గాంధీ నాలెడ్జి, టెక్నాలజీ యూనివర్సిటీ విద్యార్థినీ, విద్యార్థులకు ముఖ్యమంత్రి ఉచితంగా లాప్-టాప్ లు పంపిణీ చేశారు.

## జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి చేరుకున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



మధిర, ప్రజాపాలన ప్రతినిధి: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గారికి ఘనంగా స్వాగతం పలికిన ఆలయ చైర్మన్ ఉప్పల శ్రీరామచంద్రమూర్తి, ఆలయ ఈవో కొత్తూరు జగన్ మోహన్ రావు.శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనానికి రాజగోపురం నుంచి ఆలయంలోకి వెళ్లిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు ప్రధాన ద్వారం వద్ద పూర్ణకుంభంతో స్వాగతం పలికిన ఆలయ అర్చకులు ఉప్పల విజయ దేవశర్మ, ఉప్పల మురళీమోహన్ శర్మ, రాజీవ్ శర్మ,శ్రీ వెంకటేశ్వర స్వామి గర్భాలయంలో ప్రత్యేక పూజలు చేసి మొక్కలు చెల్లించుకున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పద్మావతి అలివేలు మంగమ్మలను దర్శనం చేసుకున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆలయంలోని మహా మండపంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కు వేద ఆశీర్వచనం చేసిన వేద పండితులు రామదాసు విజయకృష్ణ, వెంపటి అభిలాష్ శర్మ,స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసిన అర్చకులు, లడ్డు, ప్రసాదం,చిత్రపటాన్ని అందజేసిన దేవస్థానం అధికారులు.

## పదో తరగతి పరీక్షల షెడ్యూల్ విడుదల..

(మొదటి పేజీ తరువాయి)

మార్చి 28న సైన్స్ పేపర్ 2 (బయోలజీ) నిర్వహిస్తారు. మార్చి 30న సోషల్ పరీక్ష నిర్వహించనున్నారు. ఇక ఏప్రిల్ 1వ తేదీన ఒకేషనల్ కోర్సువారికి సంస్కృతం, ఆరబిక్ మొదటి పేపర్, 2న రెండవ పేపర్ పరీక్షలు జరుగుతాయని విద్యాశాఖ అధికారులు పేర్కొన్నారు. కాగా గతంలో ఎదురైన అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఈసారి పది పరీక్షల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు. మాల్ ప్రాక్టీస్ ను అడ్డుకునేందుకు, ప్రశ్నాపత్రాల నిర్వహణ విషయంలోనూ కఠినంగా వ్యవహరించనున్నట్లు విద్యాశాఖ స్పష్టం చేసింది. మార్చి 20, 22, 24, 25, 27,29 తేదీల్లో సెలవులు ఉన్నాయి.

## వైభవంగా అయ్యప్ప మహా పడిపూజ

**అయ్యప్ప స్వామి మహా పడిపూజలో మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి**

తాండూరు, డిసెంబరు 30: తాండూరు పట్టణం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో శుక్రవారం రాత్రి మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి దంపతులు ప్రతీ సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా అయ్యప్ప స్వామి మహా పడిపూజ వైభవంగా నిర్వహించారు. పెద్దఎత్తున అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొన్నారు. అయ్యప్ప స్వామి సంకీర్తనలు భజనలు అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి పల్లకీసేవ నిర్వహించారు.

# ఏపీలో మరో సంచలనం












(మొదటి పేజీ తరువాయి)

ప్రజాస్వామ్య పద్ధతిలో రాజకీయ పార్టీలను పారదర్శకంగా, జవాబుదారీ తనంతో ఉండేలా సంస్కరించడం. స్థానిక సంస్థలను బలోపేతం చేయడం. అన్ని జిల్లాల్లో స్థానిక ప్రభుత్వాలను ఏర్పాటు చేయడం ముఖ్య లక్ష్యంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. ప్రతి చిన్న పనికి రాష్ట్ర రాజధానికి వెళ్ళవలసిన అవసరం లేకుండా, మండల స్థాయిలోనే పని నెరవేర్చే ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. సేవ చేసే వారికి రాజకీయాల్లో మద్దతు ఇవ్వటం. బూతులు లేని రాజకీయ వ్యవస్థకే మద్దతు ఇస్తామన్నారు.

**ఆల్ తెలుగు ప్రజా పార్టీ మేనిఫెస్టో లోని ముఖ్యాంశాలు.**

**వ్యవసాయాన్ని ప్రోత్సహించడం కోసం భూమిలేని నిరుపేద కౌలు రైతులను గుర్తించి సాగు మూడెకరాల సాగు భూమి అందించడం.**

**వ్యవసాయ వనిముట్ల ను నబ్సిడీపై రైతులకు అందించడంతోపాటు, ఆర్థిక భారాన్ని తప్పించడం కోసం రైతుకు ఎరువులు ఉచితంగా పంపిణీ .**

**వ్యవసాయ అనుబంధ రంగాలను బలోపేతం చేయడం కోసం కమతాలను, పౌల్ట్రీ పరిశ్రమలను ప్రోత్సహించడం.**

**వ్యవసాయ ఉత్పత్తులను ఎగుమతి చేయడం కోసం, రైతు గిట్టుబాటు ధర పొందడం కోసం కృషి చేయడం.**

**పరిశ్రమలు**

కులవృత్తులను ప్రోత్సహించడం, కుటీర పరిశ్రమలకు ప్రాధాన్యత ఇవ్వడం, యువతకు నైపుణ్య శిక్షణ అందించి మేడిన్ ఆంధ్ర కుటీర పరిశ్రమలకు రాయితీలు ఇవ్వడం, మరి కమ్మరి కంసాలి తదితర వృత్తి కులాలకు వారి అభివృద్ధి కోసం పది లక్షల రూపాయలు పావల వడ్డీకే రుణాలు ఇవ్వడం.

**సంక్షేమం**

ఫ్రీ ఎడ్యుకేషన్ పద్ధతిని బలోపేతం చేయడం నిర్బంధ విద్య అమలుకు కృషి చేయడం, విద్యను ప్రోత్సహిస్తూ విదేశాల్లో విద్యాభ్యాసించడం కోసం పేద విద్యార్థులను గుర్తించి ప్రోత్సహించడం అందించడం.

**ఆరోగ్యం**

రాష్ట్రంలో ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుంది అందుకోసం జిల్లాకు ఒక మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేసి ప్రతి జిల్లాలో వైద్య ఆరోగ్యం కోసం కృషి చేయడం. అన్ని రుగ్మతలకు ప్రజలకు ఉచిత వైద్యం అందేలా కృషి చేయడం. వైద్య రంగాన్ని ప్రోత్సహించడం ద్వారా ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ ని సాధించడం.

**గుడిసెలు లేని రాష్ట్రం**

పూరి గుడిసెలు లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ని తీర్చిదిద్దడం కోసం రాష్ట్రంలో పేదలందరికీ పక్కా ఇల్లు నిర్మించడం ఇంటి స్థలాలు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు కేటాయించడం.

**కులాల వారి జన గణన**

కులాల వారి జన గణనకు తమ పార్టీ కట్టుబడి ఉంటుంది. జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ల కేటాయింపు. సర్దార్ కమిటీ నివేదిక ప్రకారం పదేళ్లుగా పెండింగ్లో ఉన్న ప్రస్తుత పరిస్థితులను బట్టి అధ్యయనం చేసి తదనుగుణంగా సిఫార్సులన్నింటినీ అమలుపరుస్తుంది.

**మత స్వేచ్ఛకు మద్దతు**

ఎస్సీ లకు సంబంధించి మత స్వేచ్ఛను కల్పించే విషయంలో ఉన్న న్యాయపరమైన, సాంకేతిక పరమైన అడ్డంకులు తొలగించి మత స్వేచ్ఛను కల్పించుటకు జరుగుతుందన్నారు. మద్యపానంపై నిషేదాన్ని అంచెలంచెలుగా అమలు చేస్తామని తెలిపారు.

సభలో యాదగిరి మిత్రబృందం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి...

ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, స్టేట్ కన్వీనర్ నమ్మి అప్పారావు యాదవ్, కార్యక్రమ చైర్మన్ కందుల చందు యాదవ్, ఫైనాన్స్ సెక్రటరీ డాక్టర్ పరమ శివన్, కార్యక్రమ చైర్మన్ బి.రాజేశ్వర్‌రావు, స్టేట్ వైస్‌ప్రెసిడెంటు కటికల రవి కుమార్, ఫైనాన్స్ అండ్ ప్లానింగ్ జి.ఉమామహేశ్వర రావు, స్నేహ గ్రూప్ హెచ్‌ఆర్ పద్మాశర్మ, మాస్టర్ కీ టివి ఛానెల్ సిఈవో రాంబాబు నాయుడు స్టేట్ వైస్ ప్రెసిడెంటు ఎస్‌కె.కరీముల్లా స్టేట్ కమిటీ మెంబర్స్ అవుదల పురం బలరాం, మరియు ముండ్లపాటి





పిచ్చయ్య, మ్యాక్స్ సిఈవో పున్నారావు, పొన్నూరు స్నేహగ్రూప్ మేనేజర్ ప్రకాష్, లతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లాలో సదరం శిబిరాలను నిర్వహించాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్**



ఆసిఫాబాద్ జిల్లా డిసెంబర్ 30 (ప్రజాపాలన,ప్రతినిధి) : జిల్లాలో సదరం క్యాంపులను నిర్వహించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం దినకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా దినకర్ మాట్లాడుతూ జిల్లాలో సదరం శిబిరం నిర్వహించక కొన్ని నెలలు అవుతుందని, వెంటనే అర్హులైన దివ్యాంగుల కొరకు క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. నూతన ప్రభుత్వం ప్రవేశపెట్టిన పింఛన్ల కోసం సదరం సర్టిఫికెట్ అడుగుతున్నారని, కొంతమందికి సదరం సర్టిఫికెట్ లేకపోవడం వలన అర్హులైన దివ్యాంగులు నూతన పింఛన్ల కోసం దరఖాస్తులను చేయడం లేదని అన్నారు. దీనివలన వారు నష్టపోతున్నారని, కావున జిల్లాలో వెంటనే సగరం శిబిరాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.

## ఎమ్మెల్యే కోవ లక్ష్మి, సోనే రావు దంపతులకు సన్మానం

**కేస్లాపూర్ ఆంజనేయస్వామి ఆలయ కమిటీ**



ఆసిఫాబాద్ జిల్లా డిసెంబర్ 30 (ప్రజాపాలన,ప్రతినిధి) : జిల్లా కేంద్రంలోని పెద్దవాగు నదీ తీరంలోని కేస్లాపూర్ వీరాంజనేయ స్వామి ఆలయంలో శనివారం నూతన ఎమ్మెల్యే కోవా లక్ష్మి, సోనే రావు, దంపతులను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ కేస్లాపూర్ వీరాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. అంతకుముందుఆలయంలో స్వామి వారిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు ఓజ్జెల శిరీష్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ధర్మపురి వెంకటేశ్వర్లు, కార్యదర్శి గుండా వెంకన్న, కమిటీ ప్రముఖులు పిన్న వివేక్, ఏకిరాల శ్రీనివాస్, డాక్టర్ రూప్నర్ రమేష్, ఇరుకుల్ల ఆంజనేయులు, గంధం శ్రీనివాస్,గడ్డల వెంకన్న, మధు, గుండా ప్రమోద్, గాదె వేణి మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## జాల్నా - ముంబై వందే భారత్ ఎక్స్ ప్రెస్ ని జెండా ఊపి ప్రారంభం చేసిన ప్రధాన మంత్రి













అయోధ్య, ప్రజాపాలన ప్రతినిధి: భారత ప్రధాని నరేంద్ర మోదీ, అయోధ్య నుండి రిమోట్ వీడియో లింక్ ద్వారా జాల్నా - ముంబై ఛత్రపతి శివాజీ మహారాజ్ టెర్మినస్ వందే భారత్ ఎక్స్ ప్రెస్ ను రైల్వేలు, కమ్యూనికేషన్స్, ఎలక్ట్రానిక్స్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి అశ్విని వైష్ణవ్ మరియు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ గార్ల సమక్షంలో జెండా ఊపి ప్రారంభించారు.

అదే సమయంలో, జాల్నా రైల్వే స్టేషన్‌లో కూడా కార్యక్రమం జరిగింది. ఇందులో కేంద్ర రైల్వేలు, బొగ్గు మరియు గనుల శాఖ రాష్ట్ర మంత్రి రావుసాహెబ్ దాదారావు పాటిల్ దాన్వే మరియు మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర ప్రభుత్వ హౌసింగ్, ఇతర వెనుకబడిన బహుజన సంక్షేమ శాఖ మరియు జాల్నా జిల్లా సంరక్షక మంత్రి అతుల్ సేవ్ బీ మహారాష్ట్ర శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు అంబదాస్ దాన్వే, గౌరవ ఎమ్మెల్యేలు మరియు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. వీరితోపాటు ఈ కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ మరియు రైల్వే ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సభను ఉద్దేశించి రావుసాహెబ్ పాటిల్ దన్వే మాట్లాడుతూ, ప్రధాని జాల్నా నుండి ముంబైకి మొదటి వందేభారత్ రైలును జెండా ఊపి ప్రారంభించినందున డిసెంబర్ 30వ తేదీ జాల్నా చరిత్రలో ఒక విశిష్టమైన రోజుగా నిలిచిపోతుందన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారి సమర్ధవంతమైన నాయకత్వంలో, మహారాష్ట్రలోని మరత్వాడా ప్రాంతం నుండి మొదటి వందేభారత్ రైలు ప్రవేశపెట్టబడిందని ఆయన పేర్కొన్నారు. 2014 నుండి మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు గణనీయమైన పురోగతిని సాధించాయని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మహారాష్ట్రకు 12,000 కోట్ల రూపాయల బడ్జెట్‌ను కేటాయించామని, ఇది 2014తో పోల్చితే భారీగా పెరిగిందన్నారు. ఈ సందర్భంగా గౌరవనీయులు మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ ప్రసంగిస్తూ జాల్నా నుంచి ముంబయికి వందేభారత్ రైలు సేవలు ప్రారంభించినందుకు ఈరోజు ఒక ముఖ్యమైన సందర్భమని పేర్కొన్నారు. మరత్వాడా ప్రాంత ప్రజలకు సెమీ-హై స్పీడ్ రైలును అందించినందుకు ప్రధానమంత్రికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రధానమంత్రి నాయకత్వంలో దేశవ్యాప్తంగా రైలు అభివృద్ధి పనులు పెద్ద ఎత్తున జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. మహారాష్ట్రలో రూ. 1.06 లక్షల కోట్లు వ్యయంతో రైల్వే మౌలిక సదుపాయాల పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. వందేభారత్ రైలు ప్రపంచ స్థాయి సౌకర్యాలను కలిగి యూరోపియన్ దేశాలలోని అధునాతన రైళ్లతో సమానంగా ఉందని పేర్కొన్నారు. జాల్నా- ముంబై ( ఛత్రపతి శివాజీ మహరాజ్ టెర్మినస్) వందే భారత్ ఎక్స్ ప్రెస్ మరాత్వాడా ప్రాంతంలోని జాల్నా మరియు ఛత్రపతి శంభాజీ నగర్ (ఔరంగాబాద్) వంటి ముఖ్యమైన నగరాలను రాష్ట్ర రాజధాని అయిన ముంబైతో మాత్రమే కాకుండా మన్మాడ్ , నాసిక్, కళ్యాణ్ , థానే మరియు దాదర్ వంటి రాష్ట్రంలోని ఇతర ముఖ్యమైన నగరాలతో కూడా అనుసంధానం చేస్తున్నది. రైలు ఈ ప్రాంతములోని ప్రయాణీకులకు వేగవంతమైన, అనుకూలమైన, సురక్షితమైన మరియు అత్యంత సౌకర్యవంతమైన ప్రయాణ ఎంపికను అందిస్తుంది. వందే భారత్ ఎక్స్ ప్రెస్ జాల్నా, ఛత్రపతి సంభాజీ నగర్ మరియు ఇతర పట్టణాలు నుండి పగటిపూట ప్రయాణించడానికి అనుకూలమైన రైలు సమయాలు అందించబడ్డాయి. ప్రయాణీకులు మధ్యాహ్న సమయానికి ముంబైకి చేరుకోగలరు మరియు సాయంత్రం / రాత్రి సమయాలలో తిరిగి రాగలరు. జాల్నా - ముంబై వందే భారత్ ఎక్స్ ప్రెస్ రాజూర్ గణేష్ ఆలయం (జాల్నా లో ), అజంతా ఎల్లోరా గుహలు, గ్రిష్ణేశ్వర్ జ్యోతిర్లింగ దేవాలయం ( ఛత్రపతి సమీపంలో సంభాజీ నగర్)బీ షిర్డీ ( మన్మాడ్ దగ్గర )బీ గేట్‌వే ఆఫ్ ఇండియా, సిద్ధి వినాయక దేవాలయం (ముంబైలో) వంటి మొదలైన ముఖ్యమైన యాత్రికుల ప్రదేశాలను సందర్శించడానికి మెరుగైన మరియు సౌకర్యవంతమైన ప్రయాణ ఎంపికలను అందించడం ద్వారా ఈ ప్రాంతంలో పర్యాటకాన్ని మెరుగుపరుస్తుంది . జాల్నా నుండి ముంబైకి 434.36 కి.మీల దూరాన్ని కేవలం 6 గంటల 50 నిమిషాలలో చేరుకుంటుంది, ఇది రెండు గమ్యస్థానాల మధ్య నడుస్తున్న ఇతర రైళ్ల కంటే చాలా తక్కువ. జాల్నా ముంబయి వందే భారత్ ఎక్స్ ప్రెస్ వారానికి ఆరు రోజులు (బుధవారం మినహా) రెండు దిశలలో రోజు ప్రయాణంతో నడుస్తుంది. ఈ రైలులో 530 మంది ప్రయాణికుల సామర్థ్యంతో 08 కోచ్‌లు ఉంటాయి.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

ఆదివారం 31, డిసెంబరు 2023

# రుణ భారతం

భారత స్థూల జాతీయోత్పత్తి (జిడిపి), రుణాలకు సంబంధించిన నిష్పత్తి ప్రమాదకర స్థితిలో ఉందంటూ అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్) నివేదించడం ఆందోళన కలిగిస్తోంది. భారత ఆర్థిక పునాది బీటలు వారుతోందని ఐఎంఎఫ్ వ్యాఖ్యానించిందంటే బిజెపి ప్రభుత్వం సాధించిన ప్రగతి ఏమిటో ఇట్టే అర్థమవుతుంది. దేశ స్థూల జాతీయోత్పత్తిలో ప్రస్తుతం రుణాల నిష్పత్తి 82.4 శాతంగా ఉందని ఐఎంఎఫ్ నివేదించింది. జిడిపిలో 80 శాతానికి పైగా రుణ భారం ఉండటమనేది ఆర్థిక పరిభాషలో అత్యంత ప్రమాదకరమైన పరిస్థితిగా పరిగణిస్తారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కానీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చెబుతున్నట్లుగా దేశం ఆర్థికంగా అభివద్ధి చెందుతున్నట్లయితే ఆ మేరకు జిడిపిలో రుణ నిష్పత్తి కూడా తగ్గాలి. కానీ అది వ్యతిరేక దిశలో ఉంది. వాస్తవానికి 2018 నుంచి అప్పులు పెరిగాయి. 2019 చివరి నాటికి, స్థూల దేశీయోత్పత్తి - రుణాల నిష్పత్తి 74 శాతంగా ఉంది. ప్రస్తుతం అది 82.4 శాతానికి ఎగబాకింది. కేంద్ర ప్రభుత్వం అందించిన అధికారిక సమాచారం ఆధారంగానే ఐఎంఎఫ్ నివేదికలు రూపొందిస్తుంది. అంటే దేశాభివృద్ధి అంతా డొల్ల అని, తిరోగమన దిశలో పతనమవుతోందన్న విషయాన్ని మోడీ సర్కార్ గణాంకాలే నిగ్గుతేల్చుతున్నాయి. గత రెండేళ్లలో రుణాలు, జిడిపి నిష్పత్తి శాతం 88 నుంచి 81కి తగ్గిందని కేంద్రం నిస్సిగ్గుగా బుకాయిస్తోంది. పైగా రానున్న రెండేళ్లలో ద్రవ్యోల్బణాన్ని 4.5 శాతానికి తగ్గిస్తామంటూ గాల్లో మేడలు కడుతుండటం సిగ్గుచేటు. జీవనోపాధులు క్షీణించడం, ఆహార ద్రవ్యోల్బణం ఎగబాకడం, రుణభారాల మోత సహజంగానే అంతర్జాతీయంగా భారత ద్రవ్య పరపతిని కుదించివేస్తాయి. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చేనాటికి దేశ అప్పు రూ.55.87 లక్షల కోట్లుగా ఉండగా అది ఈ ఏడాది మార్చి నాటికి 155.31 లక్షల కోట్లుకు చేరింది. ఈ ఆర్థిక సంవత్సరం చివరి నాటికి 169.46 లక్షల కోట్లకు చేరనున్నట్లు బడ్జెట్ అంచనాల్లో కేంద్రమే పేర్కొంది. గణాంకాల్లో పేర్కొనని అప్పు మరో రూ.1.2 లక్షల కోట్లు ఉంటుందని అంచనా. ఒకవైపు రుణాల ఊబిలో నిండా మునిగిన మోడీ సర్కార్ మరోవైపు రాష్ట్రాలు ఆర్థిక క్రమ శిక్షణ పాటించాలంటూ నీతులు చెబుతుండటం దాని ద్వంద్వనీతికి నిదర్శనం. ప్రధానంగా బిజెపియేతర పార్టీలు అధికారంలో ఉన్న కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో రుణాలకు ఆంక్షలు విధిస్తూ అభివృద్ధికి మోకాలడ్డుతోంది. వేలాది కోట్ల రూపాయల సంపదను కార్పొరేట్ కంపెనీలకు దోచిపెడుతున్న కేంద్రం..రాష్ట్రాల్లో పేదలకు అమల్జేస్తున్న సంక్షేమ పథకాలకు 'ఉచితాలు' ముద్ర వేస్తూ అడ్డుకునేందుకు ఈ రుణ షరతులు విధిస్తోంది. వాస్తవానికి కేంద్రంతో పోలిస్తే రాష్ట్రాల్లో రుణాలు, ఎస్‌జిడిపి నిష్పత్తి శాతం చాలా తక్కువ. కేరళలో ఇది 36 శాతం మాత్రమే. కోవిడ్ కాలంలో కేరళ అప్పుల భారం 39 శాతానికి చేరినా అక్కడి వామపక్ష ప్రభుత్వం స్వల్ప వ్యవధిలోనే అత్యల్ప స్థాయికి తీసుకొచ్చింది. కేరళ ఆర్థిక వద్ధిని, అప్పుల భారాన్ని పోల్చి చూస్తే..ఆర్థిక క్రమశిక్షణకు ఆదర్శంగా నిలుస్తోంది. వస్తు సేవల పన్ను (జిఎస్‌టి) కారణంగా కేంద్రం పన్నుల వసూళ్లు భారీగా పెరిగినప్పటికీ మోడీ సర్కార్ ఏలుబడిలో ద్రవ్యలోటు విపరీతంగా పెరిగిపోతోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగిసేనాటికి ద్రవ్యలోటు 6 శాతానికి మించి నమోదు కానుందని ఇండియా రేటింగ్స్ అండ్ రీసెర్చ్ ఇదివరకే హెచ్చరించింది కూడా. కానీ రెండేళ్లలో దీనిని 4.5 శాతానికి కుదిస్తామన్న మోడీ సర్కార్ ఈ దఫా బడ్జెట్ లక్ష్యంగా 5.9 శాతానికి కుదిస్తామని నమ్మబలుకుతోంది. అటు కేంద్ర ప్రభుత్వం, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక క్రమశిక్షణ పాటించాలని, రెవెన్యూ లోటును తగ్గించుకొని ద్రవ్యలోటును 3 శాతానికి పరిమితమయ్యేలా చూడాలని 2003లో తీసుకొచ్చిన ఆర్థిక బాధ్యత, బడ్జెట్ నిర్వహణ చట్టం (ఎఫ్ఆర్‌బిఎం యాక్టు) నిర్దేశిస్తోంది. ఈ నిబంధనలను పాటించని బిజెపి సర్కార్ కేరళ వంటి రాష్ట్రాలకు మాత్రం షరతులను విధిస్తూ రుణాలకు అనుమతిని నిరాకరించడం ప్రతిపక్షాల పాలిత రాష్ట్రాలపై కక్ష సాధించడం మినహా మరొకటి కాదు. రుణ మంజూరును అడ్డుకోవడం ద్వారా రాష్ట్రాలను తమ కీలుబొమ్మలుగా మలుచుకోవాలన్నది మోడీ సర్కార్ పన్నాగం. సమాఖ్య స్ఫూర్తిని నీరుగార్చే ఇలాంటి దుర్మార్గ చర్యలను అడ్డుకోవాలి.

సామాజిక దృక్పథంతో మీరు రాసే రచనలు
editor. prajapalana@gmail.com
మెయిల్ కు పంపించినచో ప్రజా పాలన
దినపత్రికలో ప్రచురించబడును

# ప్రజలే చరిత్రను నిర్మిస్తున్నారు

గాజా పై దాడులు ఆపకపోతే ప్రపంచ ఇంటర్నెట్ పై కూడా దాడి చేస్తామని హౌతీలు హెచ్చరించారు. బాబ్ ఎల్ మండెప్ జలసంధికి దగ్గర సముద్ర భూగర్భజలాల నుంచి వెళ్తున్న సముద్ర కేబుల్ నెట్ వర్క్ వైర్ లను కత్తిరించేస్తామన్నారు. ప్రపంచంలో వున్న ఇంటర్నెట్ డేటా 99 శాతం సబ్ మెరైన్ కేబుల్స్ ద్వారానే జరుగుతుంది. 2023 అక్టోబరు 7న హమాస్ ఇజ్రాయెల్‌పై దాడి చేసిన తరువాత గాజా పై ఇజ్రాయెల్ ప్రతీకార బాంబుదాడులతో యుద్ధం మరింత వికృతరూపం ధరించింది. ఆసుపత్రులు, పాఠశాలలు, శరణార్థుల కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని కార్పెట్ బాంబుదాడులను సాగిస్తోంది. కొరియా, వియత్నాం యుధాలలో ఒక్క అంగుళంకూడా వదలకుండా కార్పెట్ బాంబుదాడులను చేసి అమెరికా మారణహౌమాన్ని సృష్టించింది. అదే చరిత్రను పునరావృత్తం చేస్తూ, ఇజ్రాయెల్ సైన్యం నాన్‌స్టాప్ బాంబు దాడులుచేస్తూ, గాజాలో ఇళ్ళను భూమట్టంచేస్తూ శ్మశానానందాన్ని పొందుతుంది. తన పై దాడి చేసిన హమాస్ వారిని పట్టుకోలేక, 21 వేలమందికి పైగా సామాన్య అమాయక ప్రజలను హతమార్చింది. ఇందులో 70 శాతం మంది చిన్న పిల్లలు, మహిళల తోపాటుగా జర్నలిస్టులు , డాక్టర్లు కూడా వున్నారు. తీవ్ర అననుకూల పరిస్థితులలోవార్తలను సేకరిస్తూ, సంఘర్షణలను, బాంబుదాడులను చిత్రీకరిస్తూ 90 మంది జర్నలిస్టులు తమ ప్రాణాలనర్పించారు. హ్యూమన్ రైట్స్ వాచ్ గత వారం ఇజ్రాయెల్ ప్రభుత్వం యుద్ధ నేరానికి పాల్పడిందని ఆరోపించింది. ప్రజలకు ఆహారం, నీరు అందకుండా కృత్రిమ కరువు ను సృష్టించి ప్రజల ప్రాణాలను తీస్తున్నఇజ్రాయల్ ప్రధాని నెతన్యాహూ ని ఈ నాటి హిట్లర్ అని టర్కీఅధ్యక్షుడు ఎర్డోగాన్ అన్నాడు. అంతేకాకుండా గాజా పై ఈ పిచ్చి దాడులను ఆపేయాలి.'ఇజ్రాయల్ వెంటనే ఈ మాడ్నెస్ ని, దాడులను ఆపాలి." అన్నారు. పాలస్తీనా ప్రజలకు అండగా మేమున్నామంటూ, ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజా ప్రదర్శను ఇస్తాంబుల్ పట్టణంలో నిర్వహించారు. మలేసియా ప్రధాని అన్వర్ఇబ్రహీమ్, మలేసియా ఒక స్వతంత్ర సార్వభౌమ దేశమని, అమెరికా వత్తుడులకు లోంగమన్నారు. తమహక్కులకోసం, స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్న పాలస్తీనియన్లకు పూర్తి సహకారం అందిస్తామని పెద్ద ప్రజా ప్రదర్శనను నిర్వహించారు. కొలంబియా అధ్యక్షుడు పెట్రో. దక్షిణ ఆఫ్రికా అధ్యక్షుడు రామఫాస్ , అమెరికా, జర్మనీ, బ్రిటన్, ప్రపంచ ప్రజలు గాజా ప్రజలకుఅండగా వుంటామన్నారు.



**మానవ కల్పిత కరువు**

గాజాలోని పాలస్తీనియన్లకు అవసరమయిన ఆహారంలో కేవలం 10 శాతం మాత్రవే అందుతున్నదని ఐక్యరాజ్యసమితి వెల్లడించింది. (ఖచీ) ఏజెన్సీలు మరియు (చీంఉ)లు, సహాయ సంస్థల భాగస్వామ్యం అయిన ఇంటిగ్రేటెడ్ ఫుడ్ సెక్యూరిటీ ఫేజ్ క్లాసిఫికేషన్ ప్రచురించిన ఒక నివేదికలో, గాజాలో ఉన్న కుటుంబాలు, ఆకలి సంక్షోభంలో తీవ్రమైన ఆహార అభద్రతతో బాధపడుతున్నట్లు పేర్కొంది. గాజాలోని మొత్తం 23 లక్షల జనాభా అతిపెద్ద మానవ కల్పిత కరువు ప్రమాదాన్ని ఎదుర్కొంటుందని హెచ్చరించింది. తక్షణ కాల్పుల విరమణ కోసం ఐ రా స పిలుపునిచ్చేందుకు వీల్లేదని అమెరికా వీటోని ప్రయోగించి తన సామ్రాజ్యవాద స్వభావాన్ని మరోసారి నిరూపించుకున్నది. గాజాలో మానవతావాద పరిస్థితి మరింత భయంకరంగా మారడంతో ఇజ్రాయెల్ సైనిక చర్య సమర్థించలేనిదిగా మారడంతో, టెల్ అవీవ్ యొక్క బలమైన మద్దతుదారు అయిన యునైటెడ్ స్టేట్స్, జర్మనీ, బ్రిటన్ లలోకూడా ప్రజలు తిరగబడుతున్నారు. ప్రభుత్వాలు ఇరుకున పడుతున్నాయి. ఎర్ర సముద్రంలోని "ఇజ్రాయెల్-లింక్డ్" నౌకలపై యెమెన్ హౌతీ మిలీషియా వారి దాడులను తీవ్రతరం చేయడంతో వివాదం మధ్యప్రాచ్యంలోని ఇతర ప్రాంతాలకు వ్యాపిస్తోంది.

ఇజ్రాయల్-పాలస్తీనాకు పరిమితమయిన యుధభూమి సముద్రానికి మారింది.

పాలస్తీనాకు మద్దతిస్తున్న హౌతీ రెబెల్స్ ఎర్రసముద్రాన్ని (రెడ్ సీ) యుధ క్షేత్రంగా మార్చుకుని ఇజ్రాయల్ తో సంబంధమున్న దేశాల నౌకలపై డ్రోన్లు, క్షిపణు లతో దాడులను చేస్తున్నారు. ప్రపంచ వాణిజ్య రంగంలో ముఖ్యమైన నౌకా రవాణా రంగంలో అత్యంత కీలకమైన మార్గం ఎర్రసముద్ర నౌకా మార్గం. ఈ మార్గం ద్వారానేఅమెరికా, ఐరోపా దేశాలు ఆసియా, ఆఫ్రికా దేశాలతో వ్యాపారం చేసి లాభాలను ఆర్జిస్తూన్నాయి. ఆఫ్రికా చుట్టూ తిరిగిరాకుండా ఈజిప్ట్ లోని సూయజ్ కాలువ-ఎర్రసముద్రం మీదుగా అంతర్జారీయ వాణిజ్యంసాగుతోంది. బాబ్ ఎల్ మండెప్ జలసంధి వద్ద మార్గం చాలా సన్నంగా 29 కి.మీ. మాత్రమే వుండటం వలన సముద్ర నౌకలపై దాడులకు అనువుగా వుంది. దగ్గరలో వున్న ఎమెన్ ను స్థావరంగా చేసుకుని హౌతీ రెబెల్స్ వాణిజ్య నౌకలపై దాడుల ద్వారా, అంజర్జాతీయ వాణిజ్య సమాజాన్ని గాజాలో మారణహౌమాన్ని ఆపమని కోరుతున్నారు. ఇజ్రాయల్ కు, అమెరికాకు, యూరప్ లను హడలెత్తిస్తున్నారు. మొత్తం అంతర్జాతీయ సమాజానికి అల్టిమేటం ఇస్తున్నారు. అమెరికా నేతృత్వంలోని 10 దేశాల మిలిటరీ బలగాలను ఎర్రసముద్రం లోకి దించి హౌతీలను ఎదుర్కోవాలని అమెరికా"ఆపరేషన్ ప్రాస్పరిటీ గార్డియన్" వ్యూహాలను రచిస్తున్నది. యుధ నౌకల పహారా తో సముద్ర నౌకల ను దాడులనుండి రక్షించటానికి ఎర్రసముద్ర (రెడ్ సీ) సంకీర్ణ రక్షణ కూటమిని అమెరికా ఏర్పాటు చేసింది. ఈ కూటమిలో అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, బహరైన్, సేచెలెస్, స్పెయిన్, నార్వే, నెదర్లాండ్, కెనడా, ఇటలీతో 10 దేశాలున్నాయి. ప్రాంతీయ దేశాలలో బలమైన సౌదీ అరేబియా, ఈజిప్ట, చేరలేదు. ఒక్క బహ్రైన్ దేశం ఈ కూటమిలో చేరింది. బ%ఎ% రైన్ దేశం జనాభాలోనూ, వైశాల్యంలోనూ, సైనిక శక్తి లోకూడా చిన్నదేశమే. కూటమిలో చేరటానికి అన్ని నాటో దేశాలు ఉత్సాహం చూపటంలేదు. గాజా పై దాడులు ఆపకపోతే ప్రపంచ ఇంటర్నెట్ పై కూడా దాడి చేస్తామని హౌతీలు హెచ్చరించారు. బాబ్ ఎల్ మండెప్ జలసంధికి దగ్గర సముద్ర భూగర్భజలాల నుంచి వెళ్తున్న సముద్ర కేబుల్ నెట్ వర్క్ వైర్ లను కత్తిరించేస్తామన్నారు. ప్రపంచంలో వున్న ఇంటర్నెట్ డేటా 99 శాతం సబ్ మెరైన్ కేబుల్స్ ద్వారానే జరుగుతుంది.

హౌతీ లు కొత్తగా నౌకల పైననే కాకుండా , ప్రత్యక్షంగా అమెరికా యుధనౌకలపైనా, ఇజ్రాయల్ పోర్టలపై కూడా దాడులను మొదలెట్టారు. అమెరికా యుధనౌకలు హౌతీల మిస్సైల దాడిని ఆపలేకపోయాయి. వందలకొలదీ నౌకలు సముద్రంలో లంగరు వేసి ఆగిపోయాయి. అతి పెద్ద, యం.స్.సీ యునైటెడ్ వాణిజ్య నౌక పై డిసెంబర్ 26న హౌతీ మిలిటరీ మిస్సైల్ తో దాడి చేసినట్లుగా వెల్లడించింది. గెలక్సీ లీడర్ అనే ఇజ్రాయల్ వ్యాపారి నౌకను హైజాక్ చేసి 25 మంది సిబ్బందిని ఎమెన్ లో నిర్బంధించారు. ఇజ్రాయల్ తో అంటకాగుతున్న ఇండియా నౌకలను కూడా వదలలేదు. ఇండియా వస్తున్నఎం.వి.కెమ్.ఫ్లూటో నౌక పైనా, సౌదీనుండి వస్తున్న ఎం.వి.సాయిబాబా నౌకల పైన కూడా డ్రోన్ దాడులు జరిగాయి. భారతదేశం 3 యుధనౌకలను కాపలాగా పంపించింది. అందులో"ఐ యన్ యస్ మారముగో"గైడెడ్ మిస్సైల్ విధ్వంసక నౌక కూడా వుంది.

ప్రపంచ ప్రజలు ఉద్యమించాలి

నౌకలు రెడ్ సీ ద్వారా రోజుకి 16 నాటికల్ మైళ్ళ వేగంతో ప్రయాణించి 25 రోజులలో యూరప్ ని చేరగల్గుతున్నాయి. ఎర్రసముద్రాన్ని తప్పించి ఆఫ్రికా చుట్టూ తిరిగి గుడ్ హౌప్ మార్గం ద్వారా ప్రయాణించటానికి 43 రోజులు పడ్తుంది. వ్యయ ప్రయాసలకోర్చిరూట్ మార్చే ప్రయాణానికి 9 రోజులనుండి 30 రోజులు ఆలస్యమవుతుంది. 15 రోజులు ప్రయోణ కాలం పెరిగితే నౌకకు ఇంధనం ఖర్చు అదనంగా 10లక్షల డాలర్ల వుతాయి. వందకు పైగా వాణిజ్య నౌకలు రూటు మార్చుకున్నాయి. ఆఫ్రికా చుట్టూ తిరిగి వెళ్తున్నాయి. ఆయిల్ ధరలు 3 శాతం పెరిగి ఒక బారల్ చమురు ధర 80 డాలర్లకు చేరింది. భీమా కంపెనీలు ప్రతి కంటైనర్ మీద 700 డాలర్ల సర్ ఛార్జి విధిస్తున్నారు. నిత్యవసరవస్తువులన్నిటికీ ఆసియా, ఆఫ్రికా దేశాలపై ఆధారపడిన అమెరికా యూరప్ దేశాలు సరుకుల రవాణా ఆలస్యాన్ని భరించలేవు. ఖర్చు పెరుగుతుంది. ఆసియా ధేశాలకు చమురు సహజ వాయువు దిగుమతులు కష్టవుతాయి. ప్రపంచవ్యాపితంగా ధరలు పెరిగి ద్రవ్యోల్బణం సంభవించి ఆర్థిక సంక్షోభానికి దారి తీస్తుంది. అంతర్జాతీయ వాణిజ్యానికి ప్రమాదంగా పరిణమించిన సమస్యను పరిష్కరించాలంటే గాజా పై ఇజ్రాయల్ 83 రోజుల మానవ హననాన్ని ఆపేటట్లుగా ప్రపంచ ప్రజలు ఉద్యమించాలి. టెక్నాలజీ, ఆయుధాలు సమస్తలన్నిటినీ పరిష్కరిస్తాయనే విశ్వాసం అన్నిసార్లా వాస్తవం కాదని పాలస్తీనీయులు, హౌతీలు నిరూపించారు. ప్రపంచంలో అత్యంత ఆధునిక టెక్నాలజీ సహాయంతో ఏదైనా ముందే కనుక్కోగలమనే ఇంటలిజెన్స్ నెట్ వర్క్ వున్నదనుకుని విర్రవీగే ఇజ్రాయల్ ప్రభుత్వం, హమాస్ దాడిని ముందే పసిగట్టలేకపోయింది. హఠాత్తుగా జరిగిన అక్టోబర్ 7 దాడిని జీర్ణించుకోలేక సాగిస్తున్నవిశృంఖలదాడులు హమాస్ ని పట్టుకోవటం లో విఫలం చెంది విచక్షణారహితంగా సామాన్యప్రజలను హతమారుస్తున్నారు. 200 డాలర్లతో తయరయ్యే డ్రోన్ లతో , లక్షలకోట్ల డాలర్ల విలువ చేసే నౌకలను హౌతీలు హడలెత్తిస్తున్నారు. లక్షల కోట్ల అంతర్జాతీయ వాణిజ్యం సంక్షోభం లోకి జారేటట్లున్నది. వరస ఎదురుదెబ్బలు తింటూ, డాలర్ పతనం ప్రారంభమయి, ఉక్రెయిన్ లోకూడా భంగపడబోతున్న అమెరికాకు ఇజ్రాయల్ దుశ్చర్యలను చివరకంటా బలపరచటం సాధ్యంకాదు. ప్రజలే చరిత్రను నిర్మిస్తున్నారు.

# ప్రజాస్వామ్యాన్ని పరిహసిస్తున్న మోడీ..

పార్లమెంటు శీతాకాల సమావేశాలలో 146 మంది ఎంపీలను మోదీ ప్రభుత్వం బహిష్కరించింది. సభలో పదికి పైగా బిల్లులు చర్చ లేకుండానే ఆమోదం పొందాయి. ఈ బిల్లులు సామాన్య ప్రజల జీవితాలను ఎలా ప్రభావితం చేస్తాయనే కనీస చర్చ సభలో జరగకపోవడం విచారకరం. వలసవాద తరహా నియంతృత్వ పాలన కోరుకునే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ధోరణికి ఇది అద్దం పడుతుంది. ఈ సెషన్‌లో ఆమోదించబడిన బిల్లులలో శాంతిభద్రతలు, ఆర్థిక సమస్యలు, విశ్వవిద్యాలయాలు, మీడియా తదితర అంశాలు ఉన్నాయి. సీఆర్‌పీసీ, ఐపీసీ చట్టాలు వలసవాద బిల్లులని చెప్పి, 'భారతీయ న్యాయ సంహిత', 'భారతీయ నాగరిక్ సురక్ష సంహిత' పేరిట కొత్త నియంతృత్వ బిల్లులను ప్రవేశపెట్టారు. ఐపీసీలోని సెక్షన్ 124(ఎ) దేశద్రోహానికి సంబంధించినది. ఈ వివాదాస్పద సెక్షన్‌ను ప్రభుత్వం రద్దు చేయాలని లేదా సవరించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. దానిని అనుసరించి, ప్రభుత్వం నూతన చట్టంలో సెక్షన్ 150ని జోడించింది. కానీ దీని వివరణ దేశద్రోహ సెక్షన్ కంటే ఎంతో క్లిష్టంగా ఉంది. నూతన బిల్లు ప్రకారం, ఏదైనా ప్రాంతంలో ప్రాంతీయ హక్కుల కోసం పోరాటం చేసినా కఠినంగా శిక్షించే అవకాశం ప్రభుత్వానికి లభిస్తుంది. ఇంకా భావ ప్రకటన స్వేచ్ఛ, డిజిటల్ రంగంలోని సోషల్ మీడియా వంటి అంశాలపై కూడా ఈ నూతన చట్టాలు దాదాపు పూర్తిస్థాయి నియంత్రణ సాధిస్తాయి. దాంతో వ్యక్తుల భావవ్యక్తీకరణ స్వేచ్ఛ హరింపబడే అవకాశం ఉంది. రెండవ అతి ముఖ్యమైన బిల్లు ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇతరుల నియామక ప్రక్రియకు సంబంధించినది. పార్లమెంటులో రాజకీయ పార్టీల ఏకాభిప్రాయం ద్వారా కమిషన్ సభ్యుల నియామకం జరిగిన ఎన్నికల కమిషన్ స్వయం ప్రతిపత్తిని కలిగి ఉంటుంది. అయితే, తాజా సవరణలో మోదీ ప్రభుత్వం ఎన్నికల కమిషన్ స్వేచ్ఛను, ఎన్నికల స్ఫూర్తిని పలుచన చేసింది. కొత్త సవరణతో ఎన్నికల కమిషన్ నిర్మాణం పూర్తిగా ప్రభుత్వం చేతుల్లోకి వెళ్లినట్టే. ప్రభుత్వంలో అధికారంలో ఉండే పార్టీలు నియమించే ఈ ఎన్నికల కమిషన్ స్వేచ్ఛాయుతంగా ఎన్నికల నిర్వహణ ఎలా నిర్వహిస్తుంది? ఎన్నికల కమిషన్ నిర్ణయం కోర్టులో కూడా సవాలు చేయలేని సందర్భంలో ఎన్నికల కమిషన్‌పైన, ఎన్నికల నిర్వహణపైన ప్రజలకు ఎలా విశ్వాసం ఉంటుంది?పోస్ట్ ఆఫీస్ బిల్లుల సవరణలు ఇంకా దారుణంగా ఉన్నాయి. ఏదో కారణం చూపించి పోస్ట్ ఆఫీసు ద్వారా పంపించే ఉత్తరాలను చదివే అధికారం ప్రభుత్వం గుంజుకోవడం దేనికి నిదర్శంగా నిలుస్తుంది? మనం పంపించే అతిముఖ్యమైన ఉత్తరాలు సరైన సమయంలో చేరకపోయినా, లేదా ఉద్దేశపూర్వకంగా ప్రభుత్వం ఆపివేసినా కనీసం దానిపై నష్టపరిహారం కోరే హక్కును కూడా ప్రజలకు లేకుండా చేశారు.



ఈ బిల్లులు దేశంలోని ప్రతి పౌరుని జీవన విధానంపై, స్వేచ్ఛపై ప్రభావాన్ని చూపుతాయి. ప్రతిపక్ష ఎంపీల సస్పెన్షన్ వల్ల ప్రభుత్వం బిల్లులను చర్చ లేకుండానే ఆమోదించగలిగింది. తద్వారా ప్రజల పక్షాన తలెత్తే సందేహాలు, ప్రశ్నలకు అవకాశం లేకుండా చేశారు. పార్లమెంటును ఏకపక్ష ప్రదర్శనగా కుదించారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు ముఖ్యమైన బిల్లుల విషయంలో ప్రభుత్వం కనీసం చర్చకు అవకాశం లేకుండా ఆమోదించడం ప్రజాస్వామ్య విలువలను తాకట్టు పెట్టినట్టే! బీజేపీ నిరంకుశ, మూస పాలనకు పార్లమెంటులో ఆ పార్టీ వైఖరి నిదర్శనంగా నిలుస్తుంది. నరేంద్ర మోదీ నియంతృత్వ విధానాల నుంచి దేశాన్ని రక్షించడానికి దేశంలోని అన్ని లౌకిక ప్రజాస్వామ్య పార్టీలు 'ఇండియా' కూటమిగా అవతరించాయి. కాంగ్రెస్, ఇండియా కూటమి ద్వారానే దేశంలో ప్రజలకు స్వేచ్ఛ, శాంతియుతమైన జీవనం, ప్రజాస్వామ్య పాలనతో పాటుగా అన్ని వర్గాల ప్రజలకు ఆర్థిక సామాజిక భద్రత లభిస్తుంది.

## ప్రజాపాలన కార్యక్రమం
## నూతన పరిపాలన విధానానికి నాంది వార్డ్ కౌన్సిలర్



మధిర రూరల్ డిసెంబర్ 30 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో స్థానిక రామాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమానికి వార్డ్ కౌన్సిలర్ కోన రవికుమార్ హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలు మధిర పట్టణ ప్రజలకు ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరాలని మధిర మున్సిపాలిటీ కౌన్సిలర్ కోన ధని కుమార్ అన్నారుతెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అటువంటి ఆరు గ్యారెంటీ పథకాల అమలులో భాగంగా ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తు స్వీకరణ కార్యక్రమంలో భాగంగా ఈరోజు మధిర పట్టణం 15వ డివిజన్ నందు దరఖాస్తు స్వీకరణ కార్యక్రమం ప్రారంభమైనది 15వ డివిజన్ మున్సిపాలిటీ లికోన ధని కుమార్లి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే చెప్పినట్టుగా కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల పథకాలను రాష్ట్ర ప్రజలకు ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరాలని అన్నారు. ప్రతి ఒక కాంగ్రెస్ కార్యకర్త ప్రజల వద్దకు వెళ్లి వారి యొక్క సమస్యలు పరిష్కరించి వెంటనే వారికి కాంగ్రెస్ పార్టీ పథకాలను ఇంటింటికీ ఇంటింటికి చేరేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు డివిజన్ ప్రజలకు ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉండి అనునిత్యం వారికి సేవలందిస్తానని అన్నారుఇటువంటి అభివృద్ధి కార్యక్రమాలు ప్రవేశపెట్టినందుకు ప్రజల తరఫున ముఖ్యమంత్రి లిరేవంత్ రెడ్డికి మరియు డిప్యూటీ సీఎం లిమల్లు భట్టి విక్రమార్కకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కమిటీ అధ్యక్షుడు లిమాగం ప్రసాద్లి మున్సిపాలిటీ కౌన్సిలర్ లిమునుగోటి వెంకటేశ్వరరావులి కాంగ్రెస్ నాయకులు లిపారుపల్లి విజయ్ కుమార్లి సోషల్ మీడియా కోఆర్డినేటర్ లిషేక్ జహంగీర్, ఎర్రగుంట రమేష్, సందీప్, తోట సాయిలి మరియు అధికారులు పాల్గొన్నారు .

## పేద ప్రజలకు సంక్షేమ పథకాలు
## అందించాలంటే కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం

**యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.పి.విశాల్ గౌడ్**




కుత్బుల్లాపూర్ , (ప్రజాపాలన) : పేద ప్రజలకు ఎటువంటి సంక్షేమ పథకాలు అందించాలన్న కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.పి.విశాల్ గౌడ్ అన్నారు. సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని సూరారం కాలనీ, ఎస్ఆర్.నాయక్ నగర్, అపురూప కాలనీలలో ప్రజాపాలన అభయహస్తం, గ్యారంటీల, దరఖాస్తు కేంద్రాలను శనివారం ఆయన సందర్శించి సూరారం కాలనీలో లూయిస్ బ్రెయిలీ భవనంలో నెలకొల్పిన కేంద్రాన్ని, అపురూప టౌన్షిప్ కమ్యూనిటీ హాల్లో, నెలకొల్పిన కేంద్రాన్ని సందర్శించి ఎ.ఇ.సురేందర్ నాయక్ తో కలిసి దరఖాస్తు ప్రక్రియను పరిశీలించారు. అనంతరం డి.ఇ. పాపమ్మను కలిసి, ప్రజల నుంచి స్వీకరిస్తున్న 6 గ్యారంటీల దరఖాస్తు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దరఖాస్తుదారులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం తొమ్మిదిన్నర ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లు దళారుల ద్వారా అమ్ముకున్నారన్నారు. దళిత బంధు సంపన్న వర్గాలకు ఇచ్చి కమిషన్లు తీసుకున్నారన్నారు. ప్రస్తుతం పేదల నివసిస్తున్న రాజీవ్ గృహకల్ప, ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలోగజ్జల రమేష్, చందు, ఎన్నారెడ్డి,సుభాష్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి,శివ,శ్రీను తదితరులు పాల్గొన్నారు..

## శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అన్నదానం



మధిర డిసెంబర్ 30 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో స్థానిక వర్తక సంఘం లో వేంచేసి ఉన్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు ప్రతి శనివారం అ న్న గోవిందం జరుగును. ఈరోజు అన్నదానం దాతలు గుబ్బా నాగరాజు ఆంజనేయ మ్యారేజ్ లింక్స్ మోరిశెట్టి మురళీధర్ ధర్మపత్ని పద్మజ, మండవ సుబ్రహ్మణ్యం ధర్మపత్ని లక్ష్మి, కీర్తిశేషులు శీలం లక్ష్మారెడ్డి ధర్మపత్ని శేషమ్మ, కీర్తిశేషులు సామినేని శేషగిరిరావు జ్ఞాపకార్థం ధర్మపత్ని వరలక్ష్మి, శ్రీమాన్ శివశంకర వరప్రసాద్ ధర్మపత్ని శివకుమారి, నాళ్ల కోటేశ్వరరావు వారి ఆర్థిక సాయంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని నిర్వాహకులు ప్రారంభించారు ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ శనివారం నాడు వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అన్నం పరబ్రహ్మ స్వరూపిణి అన్నదానం చేయడం వల్ల ఆ వెంకటేశ్వర స్వామి దీవెనలు అందరికీ ఉండాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో కపిలవాయి జగన్మోహన్రావు, వెచ్చ శ్రీనివాసరావు, యార్లగడ్డ నరసింహారావు తదితరులు మరియు కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు

## అభయ హస్తం ప్రజాపాలన కార్యక్రమాన్ని
## సద్వినియోగం చేసుకోండి: జిల్లా కలెక్టర్ గౌతమ్



మధిర డిసెంబర్ 30 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డ్ మడుపల్లి లైబ్రరీ నందు వార్డ్ కౌన్సిలర్ వరలక్ష్మి ఆధ్వర్యంలో ప్రజాపాలన కార్యక్రమమును ప్రారంభించిన ఖమ్మం జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ మధిర మున్సిపల్ చైర్పర్సన్ మొండితోక లత ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, గృహజ్యోతి, చేయూత ఐదు గ్యారెంటీ పథకాలకి సంబంధించి అర్హులైన పేదల నుండి ఒకే దరఖాస్తు ద్వారా దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుంది, కావున 6వ వార్డు ప్రజలు ఈ కార్యక్రమమును సద్వినియోగం చేసుకోగలరని తెలియజేస్తున్నాముఈ కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ రమాదేవి ఏయ్ నరేష్ రెడ్డి , ఓంకార్ ,వార్డ్ ఆఫీసర్స్, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్
## తగిలి కుమ్మరిగూడ దీమ కృష్ణయ్య మృతి

షాబాద్ మండలం కుమ్మరిగుడ గ్రామంలో వ్యవసాయ ట్రాన్స్ఫారం వద్ద తెగిపడిన విద్యుత్ వైరు తగిలి కుమ్మరిగుడా గ్రామస్తుడు ధీమ్ కృష్ణయ్య %బా/శీ% రామయ్యా %ఖుస్త్రవ% 56 అక్కడిక్కడే మరణించాడు ... అతని కుమారుడు నవీన్ 26 సంవత్సరాలు పిర్యాదు మేరకు షాబాద్ సీఐ యాదయ్య గౌడ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు ..

## బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలోనే సంక్షేమ పథకాలకు స్వర్ణయుగం: కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్




కుత్బుల్లాపూర్, (ప్రజాపాలన) : బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలోనే సంక్షేమ పథకాలకు స్వర్ణయుగమని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ అన్నారు. దుందిగల్ మున్సిపాలిటీకి చెందిన 18 మంది కళ్యాణలక్ష్మీ లబ్ధిదారులకు దాదాపు 19 లక్షల విలువైన కళ్యాణలక్ష్మీ చెక్కులను శనివారం దుండిగల్ లోని ఎమ్మార్వో కార్యాలయం ఆవరణంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి పథకం కెసిఆర్ మానస పుత్రిక పథకమన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో ఒకటైన కళ్యాణలక్ష్మి చరిత్రలో చిరస్థాయిగా మిగిలిపోతుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకే నేడు చెక్కులను పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ సుచరిత, పలువురు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో
## రాజకీయాలు ఉండకూడదు..

**ప్రజా సేవకుల పనిచేయాలి.. ఎమ్మెల్యే పాయల్ శంకర్**

అదిలాబాద్ :ఎన్నికల వరకే రాజకీయ నాయకులు గెలిచిన తరువాత ప్రజా ప్రతినిధులు. ఎవ్వరైనా సరే ప్రజల మేలుకోసం పనిచేయాలి లేదంటే వారికి పుట్టగతులుండవు అని అన్నారు బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ . రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా పాయల్ శంకర్ ద్వారక నగర్ కూలిపుర కాలనీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం పథకాలు ప్రవేశ పెడుతుంది. ఈ పథకాలను అర్హులైన ప్రజలందరికీ అందేలా చూస్తానని అన్నారు. ఎన్నికల్లో గెలుపుకోసం మాత్రమే రాజకీయాలు, గెలిచిన తరువాత ప్రజాప్రతినిధులు ప్రజల సంక్షేమం కోసం పని చేస్తారు. శంకరన్న మీ అందరివాడు మీకు ఏ సమస్య ఉన్న నన్ను నేరుగా సంప్రదించండి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ . అధికారులు జిల్లా నాయకులు కౌన్సిలర్ ఆకుల ప్రవీణ్ .లాలామున్న . కృష్ణ యాదవ్. జోగు శైలజా రవి. పాల్గొన్నారు.

# లోక్ సభ ఎన్నికలకు సిద్ధం

నల్గొండ: లోకసభ ఎన్నికలు ఎప్పుడొచ్చిన ఎదుర్కొనేందుకు బీజేపీ పార్టీ సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు జాతీయ ఓబీసీ అధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్. నల్లగొండలోని బిజెపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో 10 లోకసభ స్థానాలు, 30 శాతం ఓట్లే బిజెపి లక్ష్యం అని ఆయన అన్నారు. తెలంగాణ లో బీఆర్ఎస్ కనుమరుగయ్యే పార్టీ అని,కాంగ్రెస్ అమలు చేయలేని హామీలను ఇచ్చి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టే ప్రయత్నం చేస్తుందని ఆయన విమర్శించారు, కర్నాటక, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలో ఇప్పటికే తెలిపోయిందని డాక్టర్ లక్ష్మణ్ ఎద్దేవ చేశారు, అప్పులు లేకుండా సుభిక్ష పాలన అందించాలంటే అది కేవలం బిజేపి పార్టీకి డబుల్ ఇంజన్ సర్కారుకు మాత్రమే సాధ్యమని ఆయన గుర్తుచేశారు,కేంద్రంలో ప్రధాని నరేంద్రమోడీ ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను గ్రామ, గ్రామాన విస్తృతంగా ప్రచారం చేయాలని కార్యకర్తలకు డాక్టర్ లక్ష్మణ్ సూచించారు.

## హెూమియో పతి మందులతో మెరుగైన ఆరోగ్యం

**కౌన్సిలర్ వేములపల్లి సంజీవ్**




మంచిర్యాల టౌన్, డిసెంబర్ 30, ప్రజాపాలన : హెూమియో పతి మందులతో దీర్ఘ కాలిక వ్యాధులు నయమవుతాయని, మెరుగైన ఆరోగ్యం సిద్ధిస్తుందని పట్టణ 24వ వార్డు కౌన్సిలర్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ డిప్యూటి ఫ్లోర్ లీడర్ వేములపల్లి సంజీవ్ పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రం లోని రెడ్డి కాలనీ లో గల పోచమ్మ గుడి ఆవరణలో డాక్టర్ కేర్ హెూమియోపతి ఆధ్వర్యంలో ఉచితంగా మందులు పంపిణీ చేశారు. డాక్టర్ కేర్ హెూమియోపతి వైద్యుడు మల్లేష్, మంచిర్యాల ఆసుపత్రి మేనేజర్ రజిత, డాక్టర్ కేర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 308 మంది యువత, మహిళలు అన్ని వయస్సుల ప్రజలకు పరీక్షలు చేసి మందులు అందించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ సంజీవ్ మాట్లాడుతూ ఆరోగ్యంపై ప్రతీ ఒక్కరు శ్రద్ధ వహించాలన్నారు. హెూమియోపతి వైద్యంలో అన్ని రకాల వ్యాధులకు చికిత్స ఉంటుందన్నారు. ఐబీ లోని ఆసుపత్రి ను సంద్శించాలన్నారు. ప్రస్తుత కరోనా వ్యాప్తి కి ఈ మందులు ఎంతగానో ఉపకరిస్తాయని చెప్పారు. వార్డులో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన హెూమియోపతి యాజమాన్యాన్ని వైద్యులు, సిబ్బందిని ప్రత్యేకంగా అభిందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోడ ధర్మేందర్,గీత,వార్డు ప్రజలు,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.








**కావలెను**


స్నేహ గ్రూప్, హైదరాబాద్ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
నెలకు రూ.15,000/- జీతం,
ట్రావెలింగ్ అలవెన్సు, ఇన్సెంటివ్ ఇవ్వబడును.
ఆసక్తి గలవారు మీ వివరాలని ఈ క్రింది నెంబర్ కి వాట్సాప్ చేయగలరు.
7660027683, 91549 58315









# జగన్‌ను దాటేసిన రేవంత్!




హైదరాబాద్, డిసెంబర్ 30, :తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన మూడు వారాల్లోనే ఓ విషయం జగన్‌ను దాటేశారు. నాలుగున్నరేళ్లలో జగన్మోహన్ రెడ్డి చేయలేని పనిని మూడు వారాల్లోనే రేవంత్ రెడ్డి అధిగమించేశారు. ఏపీ సిఎం జగన్మోహన్ రెడ్డిని తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి ఓ విషయంలో అధిగమించేశారు. అది కూడా మూడు వారాల్లోనే ఆ పని పూర్తి చేసేశారు. ఇదేదో సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టోకు సంబంధించిన విషయం కాదు. ఏపీ సిఎం జగన్మోహన్ రెడ్డి చేయని, చేయకూడదని భావించే పనిని చాలా సునాయాసంగా పూర్తి చేసేశారు.తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పీఠం ఎక్కిన మూడు వారాల్లోనే ఓ పని పూర్తి చేశారు. నాలుగున్నరేళ్లలో రెండే రెండు సార్లు సిఎం హోదాలో జగన్ చేసిన పనిని రేవంత్ రెడ్డి అతి తక్కువ సమయంలోనే పూర్తి చేశారు.ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ రెడ్డి మీడియాతో ముఖాముఖి మాట్లాడే విషయంలో జగన్‌ను దాటేశారు. నాలుగున్నరేళ్లలో జగన్మోహన్ రెడ్డి రెండే రెండు సార్లు ప్రెస్‌మీట్‌లలో మాట్లాడారు. అవి కూడా కోవిడ్ సమయంలో మాత్రమే ఆయన మీడియాతో నేరుగా మాట్లాడారు.2020 మార్చిరెండో వారంలో లాక్ డౌన్ ప్రకటించిన తర్వాత కోవిడ్ సన్నద్ధత మీద ప్రజల్ని అప్రమత్తం చేసేందుకు మాట్లాడారు. కోవిడ్‌కు భయపడాల్సింది లేదు పారాసెటిమాల్‌తో తగ్గిపోతుందని, బ్లీచింగ్‌తో నియంత్రించవచ్చని అప్పట్లో ప్రకటించారు. ఆ తర్వాత కూడా కోవిడ్ విషయంలోనే మరోసారి మీడియాతో మాట్లాడా రు. అసెంబ్లీ సమావేశాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు నిధులు విడుదల చేయడం, తాడేపల్లిలో సమీక్షలు, నవరత్నాల్లో భాగంగా నిధుల విడుదల కార్యక్రమాలు,విపత్తుల సమయంలో క్షేత్ర స్థాయి పర్యటనల్లో బహిరంగ వేదికల మీద మాత్రమే జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ వస్తున్నారు. ఆ సమయంలో మాత్రమే తాను చెప్పాలనుకున్న విషయాలను వివరించే ప్రయత్నిస్తున్నారు. ముఖ్యమంత్రి హోదాలో విపక్షల విమర్శలకు పాలనా పరమైన లోపాలకు జవాబు ఇచ్చే ప్రయత్నం జగన్మోహన్ రెడ్డి నాలుగున్నరేళ్లలో ఒక్కసారి కూడా చేయలేదు. ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నపుడు ముఖ్యమైన సందర్భాల్లో మీడియాతో మాట్లాడేవారు. ప్రతిపక్షాల వైఫల్యాలను ఎండగట్టేవారు. అసెంబ్లీ సమావేశాల సమయంలో కూడా ఒకటిరెండు సందర్భాల్లో మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన తర్వాత మీడియాను పూర్తిగా దూరం పెట్టేశారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత రేవంత్ రెడ్డి మీడియాను కలుపుకుని వెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ గెలిచిన వెంటనే సచివాలయంలోకి మీడియాను అనుమతించాలని అధికారులను ఆదేశించారు. డిసెంబర్ 9వ తేదీన తొలిసారి మీడియా సమావేశాన్ని నిర్వహించారు.డిసెంబర్ 27న మరోసారి ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రకటించే సందర్భంగా మీడియాతో సుదీర్ఘంగా మాట్లాడారు. ఆ సమయంలో వారి నుంచి సూచనలు సలహాలు స్వీకరించారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిన తర్వాత ఢిల్లీ వెళ్లిన ప్రతి సందర్భంలో మీడియాకు అందుబాటులోకి వచ్చారు. పాత పరిచయాలతో అందరినీ పలకరించారు. ముఖ్యమంత్రిగా రేవంత్ బాధ్యతలు చేపట్టిన తర్వాత ఢిల్లీలో రెండు సార్లు అధికారికంగా మీడియాతో మాట్లాడారు. ఇటీవల ప్రధానితో భేటీ తర్వాత కూడా కేంద్రాన్ని తాము ఏమి కోరామనేది వివరించారు. హైదరాబాద్‌లో సైతం మీడియాతో రెండు మూడు సందర్భాల్లో ఇష్టాగోష్టి చర్చల్లో పాల్గొన్నారు. వారి నుంచి సూచనలు సలహాలు కోరుతున్నట్లు చెప్పారు.సచివాలయంలో పూర్తి స్థాయిలో కాన్ఫరెన్స్ హాల్ ఏర్పాటు చేస్తామని, ప్రభుత్వం మీడియాకు అందుబాటులో ఉంటుందని ప్రకటించారు. మీడియాకు ఇచ్చే స్వేచ్ఛను దుర్వినియోగం చేయకుండా ప్రభుత్వానికి సహకరించాలని కోరారు.ఏపీలో మాత్రం నాలుగున్నరేళ్లో కనీసం ఒక్కసారి కూడా మీడియాతో మాట్లాడేందుకు సిఎం జగన్మోహన్ రెడ్డి సుముఖత వ్యక్తం చేయలేదు. తన రాజకీయ ప్రస్థానంలో మీడియా సహకారం పెద్దగా లేదనే భావన ముఖ్యమంత్రిలో బలంగా ఉండటంతోనే వారికి దూరంగా ఉండిపోయారని సన్నిహితులు చెబుతారు. ప్రజలకు మాత్రమే జవాబుదారీగా ఉంటానని, మీడియా అడిగే ప్రశ్నలకు జవాబు చెప్పాల్సిన అవసరం లేదని భావిస్తుంటారని ముఖ్యమంత్రికి దగ్గరగా ఉండే అధికారులు చెబుతుంటారు.మొత్తం మీద రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, తొలిసారి అధికారాన్ని చేపట్టిన తర్వాత వారి వ్యవహార శైలి, మీడియాతో సంబంధాల విషయంలో వారి వ్యవహార శైలి చర్చనీయాంశంగా మారింది.

# 10 లక్షల చలాన్లు క్లియర్

హైదరాబాద్, డిసెంబర్ 30, :తెలంగాణలో పెండింగ్ లో ఉన్న ట్రాఫిక్ చలాన్లు క్లియర్ చేయడానికి జనాలు ఎగబడుతున్న సంగతి తెలిసిందే. పెండింగ్ చలాన్లను వసూలు చేసే ఉద్దేశంతో వాటిపై రాయితీ ఇస్తామని ఇటీవల ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి.. అందుకు తగ్గట్లే జీవో కూడా విడుదల చేశారు. డిసెంబర్ 26 నుంచే పెండింగ్ చలాన్లపై రాయితీ వర్తిస్తుందని జీవోలో చెప్పారు. కొంత మంది డిసెంబర్ 26 తర్వాత కొత్తగా పడ్డ ట్రాఫిక్ చలాన్లకు కూడా ప్రభుత్వం ప్రకటించిన రాయితీ వస్తుందని భావిస్తున్నారు. కానీ, డిసెంబర్ 26 తర్వాత ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడుతూ చలాన్ పడ్డ వారికి ఈ రాయితీ వర్తించబోదని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. ప్రభుత్వ జీవో ప్రకారం డిసెంబరు 25కు ముందు పడ్డ చలాన్లకు మాత్రం నిర్దేశిత డిస్కౌంట్ వర్తించనుంది. పెండింగ్ చలానాలు వసూలు చేసుకునేందుకు తెలంగాణ పోలీసు శాఖ, రవాణా శాఖ కలిసి డిస్కౌంట్ ఆఫర్ ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో పెండింగ్ చలానాలు భారీగా క్లియర్ అవుతున్నాయి. కోట్ల రూపాయాల్లో ప్రభుత్వానికి ఆదాయం వచ్చి పడుతోంది. ఇప్పటికే రూ.10 కోట్ల రూపాయల మేర వసూలు అయినట్టు సమాచారం. ఇలా ఈ చలాన్ వెబ్ సైట్ పై విపరీతంగా ఒత్తిడి పడుతుండడంతో అప్పుడప్పుడు సైట్ క్రాష్ కూడా అవుతోంది. చాలా మంది యూజర్లు ఈ చలాన్ వెబ్ సైట్ ఓపెన్ చేసి ట్రాఫిక్ చలానాలు క్లియర్ చేసే క్రమంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.డిసెంబర్ 28వ తేదీ రాత్రి అంటే గురువారం రాత్రి 10:30 గంటల వరకు రాష్ట్రవ్యాప్తంగా 9.80 లక్షలకు పైగా చలాన్లు క్లియర్ అయ్యాయి. అత్యధికంగా హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో 3.84 లక్షల చలాన్లకు రూ. 2.90 కోట్లు, సైబరాబాద్ పరిధిలో 2.2 లక్షల చలాన్లకు రూ. 1.90 కోట్లు, రాచకొండ కమిషనరేట్ పరిధిలో 97వేల చలాన్లకు రూ.81 లక్షలు వాహనదారుల నుంచి వసూలు చేశారు. చలాన్ సైట్‌పై తాకిడి పెరగడంతో సర్వర్లు కూడా మొరాయిస్తున్నాయి. దీన్ని బట్టి.. పెండింగ్ చలానాల పేమెంట్లు కట్టేందుకు ఎంత స్పందన వస్తుందో అర్థమవుతోంది. టూవీలర్లు, త్రీ వీలర్లకు 80 శాతం, బస్సులకు 90 శాతం, కార్లు, హెవీ మోటార్ వెహికిల్స్‌కు 60 శాతం డిస్కౌంట్ ఇచ్చింది. పెండింగ్ చలాన్లకు రాయితీ ఇవ్వడంతో.... దొరికిందే ఛాన్స్ అని... ఆలస్యం చేయకుండా చలానాలు కట్టేస్తున్నారు వాహనదారులు. గత ఏడాది కూడా పెండింగ్ చలానాల వసూళ్ల కోసం ఇలాంటి ఆఫర్‌నే ప్రకటించారు. అప్పుడు కూడా పెండింగ్ చలాన్ల ద్వారా ఏకంగా 300 కోట్ల ఆదాయం సమకూరింది. కాగా.. ఈ ఏడాది కూడా సుమారు 2 కోట్ల చలానాలు పెండింగ్‌లో ఉండటంతో.. మరోసారి పెండింగ్ చలాన్లపై డిస్కౌంట్ ప్రకటించారు. డిసెంబర్ 26ను ఈ ఆఫర్ ప్రారంభించారు. జనవరి 10వ తేదీ వరకు డిస్కౌంట్‌తో పెండింగ్ చలానాలు కట్టే అవకాశాన్ని ట్రాఫిక్ పోలీసులు కల్పించారు.

# చివరకు నవీన్ కుమార్ ఖాళీ చేశారు..

హైదరాబాద్, డిసెంబర్ 30, :మాజీ ఐఏఎస్ అధికారి భన్వర్ లాల్ ఇంటిని.. ప్రస్తుత ఐపీఎస్ అధికారి నవీన్ కుమార్ ఖాళీ చేశారు. తన ఇల్లును ఆక్రమించేందుకు నకిలీ పత్రాలు సృష్టించారని, ఐపీఎస్ అధికారిపై భన్వర్ లాల్ ఫిర్యాదు చేశారు. భన్వర్ లాల్ గతంలో ఎన్నికల కమిషన్ అధికారిగా బాధ్యతలు నిర్వర్తించారు. భన్వర్ లాల్ ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేపట్టారు. ఐపీఎస్ అధికారి నవీన్ కుమార్?ను అదుపులోకి తీసుకొని విచారించారు సెంట్రల్ క్రైం పోలీసులు. ఈ ఇంటి వివాదంపై నవీన్ కుమార్?కు నోటీసులు ఇచ్చారు. పోలీసుల కేసుతో ఒకసారి షాక్?కు గురైన నవీన్.. విషయం వివాదాస్పదంగా మారుతుండటంతో భన్వర్ లాల్ ఇంటిని ఖాళీ చేసి వెళ్లిపోయారు.అసలు విషయంలోకి వెళితే.. ఐఏఎస్ అధికారిగా సుదీర్ఘకాలం తెలుగు రాష్ట్రాల్లో పని చేసిన భన్వర్‌లాల్ 2017లో రిటైరయ్యారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారిగా కూడా ఉన్నారు. జూబ్లీహిల్స్‌లో భన్వర్‌లాల్‌కు ఓ బిల్డింగ్ ఉంది. 2014లో ఈ ఇంటికి సంబంధించి సాంబశివరావు అనే వ్యక్తితో 5 ఏళ్లకు రెంటల్ అగ్రిమెంట్ చేసుకున్నారు. 2019లో ఈ ఒప్పందం ముగిసినా.. ఇంటిని తనకు తిరిగి ఇవ్వలేదన్నది భన్వర్‌లాల్ ఆరోపిస్తున్నారు. 2019 తర్వాత ఈ కేసు మరో మలుపు తిరిగింది. 2019లో సాంబశివరావు స్థానంలో ఇంట్లోకి ఐపీఎస్ అధికారి నవీన్‌కుమార్ దిగారు. ఆ తర్వాత కొన్ని డాక్యుమెంట్లు తెరమీదికి వచ్చాయి. దీంతో తమ ఆస్తులకు సంబంధించి నకిలీ పత్రాలను సృష్టించారని భన్వర్‌లాల్ కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ పత్రాలను సాంబశివరావు, ఆయన భార్య రూపా డింపుల్ కలిసి తయారు చేశారని, వీటికి ఐపీఎస్ అధికారిగా పనిచేస్తున్న నవీన్‌కుమార్ సహకరించారన్నది భన్వర్ లాల్ ఆరోపణ.భన్వర్‌లాల్ కుటుంబం ఫిర్యాదుతో రంగంలోకి దిగిన సెంట్రల్ క్రైం పోలీసులు.. డాక్యుమెంట్లను పరిశీలించారు. అవి నకిలీవని తేల్చారు. డిసెంబర్ 22న సాంబశివరావు, ఆయన భార్య రూపా డింపుల్ ఇద్దరినీ అరెస్ట్ చేశారు. విషయం తెలిసిన ఐపీఎస్ అధికారి నవీన్‌కుమార్ ఆ రోజు నుంచి అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. తాజాగా పోలీసుల విచారణలో కీలక విషయాలు వెలుగులోకి రావడంతో గుట్టు చప్పుడు కాకుండా భన్వర్ లాల్ ఇంటిని ఖాళీ చేసి వెళ్లిపోయారు.

# హమాస్ వద్ద ఉన్న ముగ్గురు బందీల కాల్చివేత

- ఇజ్రాయిల్ సైన్యం తీరుపై విమర్శలు



గాజా : హమాస్ బంధించిన ఇజ్రాయిల్‌కు చెందిన ముగ్గురు తమకు సహాయం అందించాలంటూ తెల్ల జెండా ఊపుతున్నా పట్టించుకోకుండా ఇజ్రాయిల్ సైన్యం కాల్చివేసింది. సొంత ప్రజలనే కాల్చివేసిన ఇజ్రాయిల్ సైన్యం దుశ్చర్యపై తీవ్ర విమర్శలు రావడంతో తాజాగా వివరణనిచ్చింది. ఉత్తర గాజాలోని షిజాయాప్రాంతంలో ఈ నెల 15న జరిగిన ఈ ఘటనపై విచారణ చేపట్టినట్లు ఇజ్రాయిల్ సైన్యం పేర్కొంది. బిస్లమక్ బ్రిగేడ్ 17వ బెటాలియన్‌కు చెందిన సైనికుడు హమాస్ సభ్యులుగా భ్రమించి ముగ్గురిని కాల్చివేశాడు. ఆ కాల్పుల్లో తొలుత ఇద్దరు మరణించగా.. మూడో వ్యక్తి సమీప భవనంలోకి పారిపోయాడు. వెంటనే కాల్పులు ఆపాలని అక్కడే ఉన్న కమాండర్ సైనికులను ఆదేశించాడు. ఆ వ్యక్తి ఎవరనేది గుర్తించాలని చెప్పాడు. ఆ తర్వాత కొద్దిసేపటికి ఆ భవనం నుంచి 'సహాయం చేయండి. వారు నాపై కాల్పులు జరుపుతున్నారు' అని హిబ్రూ భాషలో అరుపులు వినిపించాయి. కాల్పులు నిలిపేయాలని కమాండర్ మరోసారి ఆదేశాలు జారీ చేశాడు. ఆ తర్వాత మూడో వ్యక్తి భవనం నుంచి బయటకు వచ్చి, సైన్యం దిశగా వచ్చే ప్రయత్నం చేశాడు. పక్కన ట్యాంక్ నుంచి చప్పుడు వస్తుండటంతో కమాండర్ ఆదేశాలు సైనికులకు వినిపించలేదు. దాంతో అక్కడున్న ఇద్దరు సైనికులు ఆ మూడో బందీపై కాల్పులు జరిపారని' ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ దర్యాప్తు తెలిపింది. ఆ ముగ్గురు బందీల ఒంటిపై చొక్కాలు లేవని, బలగాలకు దగ్గరగా వస్తున్నప్పుడు వారిలో ఒకరు తెల్ల జెండాను ఊపారని, బలగాలకు వారు సరిగా కనిపించకపోవడమే కాల్పులకు దారితీసిందని పేర్కొంది.

**దక్షిణ గాజాపై దాడులు ఉధృతం**

ఇజ్రాయిల్ పాలస్తీనాపై దాడులను ఉధృతం చేసింది. ఇప్పటికే గాజా జనాభాలో 85 శాతం (సుమారు 23 లక్షలు) మంది నిరాశ్రయులయ్యారు. దక్షిణ గాజాపై వైమానిక, భూతల దాడులను తీవ్రతరం చేసినట్లు శుక్రవారం ఇజ్రాయిల్ డిఫెన్స్ ఫోర్స్ (ఐడీఎఫ్) తెలిపింది. దీంతో నివాసాలను వీడిన వేలాది మంది పాలస్తీనియన్లు రఫా సరిహద్దుకు చేరుకున్నారని, ఈ ప్రాంతమంతా రద్దీగా మారిందని ఐక్యరాజ్యసమితి (యుఎన్) తెలిపింది.

స్థానిక కాలమానం ప్రకారం శుక్రవారం తెల్లవారుజామున 1.20కి ఇజ్రాయిల్ డమాస్కస్ సమీపంలోని పలు ప్రాంతాలపై వైమానిక దాడులు జరిపిందని సిరియాకి చెందిన సనా న్యూస్ ఏజన్సీ తెలిపింది. డమాస్కస్ విమానాశ్రయంపై దాడి జరిగిందని బ్రిటన్‌కి చెందిన సిరియన్ అబ్జర్వేటరీ ఫర్ హ్యూమన్ రైట్స్ నివేదిక తెలిపింది. ఇటీవల దాడుల కారణంగా రెండు నెలల పాటు విమానాశ్రయంలో నిలిచిపోయిన సేవలు గురువారం తిరిగి ప్రారంభమయ్యాయని, అదే రోజు దాడి జరిగిందని పేర్కొంది. డమాస్కస్ గ్రామీణ ప్రాంతంలోని సిరియన్ ఎయిర్ డిఫెన్స్ శిబిరం, దక్షిణ ప్రావిన్స్ ఆఫ్ స్వీడియాలోని సైనిక శిబిరాలపై దాడులు జరిగినట్లు తెలిపింది. ఈ దాడుల్లో ఇద్దరు సైనికులు గాయపడినట్లు ప్రకటించింది.

# రేణుకా వర్సెస్ నందిని...

ఖమ్మం, డిసెంబర్ 30, :ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లాలో సత్తా చాటింది. మొత్తం 10 సీట్లకు గాను 9 సెగ్మెంట్లలో సత్తా చాటాంది. ఆ పార్టీ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలుపొందారు. ఇదే ఊపుతో ఖమ్మం ఎంపీని కైవసం చేసుకుంటామని కాంగ్రెస్ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. అయితే.. హైకమాండ్ టికెట్ ఎవరికి ఇస్తుందన్న అంశం మాత్రం జిల్లా రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది. పదేళ్ల క్రితం వరకు ఖమ్మం కాంగ్రెస్ అంటేనే రేణుకా చౌదరి, వనమా వెంకటేశ్వరరావు, సంభాని చంద్రశేఖర్ లాంటి పేర్లు వినిపించేవి. కానీ ఇప్పుడు ఆ పరిస్థితులు మారిపోయాయి. మధిర నుంచి 2009లో మొదటిసారిగా విజయం సాధించిన భట్టి విక్రమార్క ఇప్పుడు డిప్యూటీ సీఎంగా మారిపోయారు. దీంతో ఆయన జిల్లా కీలక నేతగా మారిపోయారు. ఎన్నికల ముందు పార్టీలోకి వచ్చి క్లీన్ స్వీప్ కావడంతో ప్రధాన పాత్ర పోషించిన తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూడా కీలకంగా మారిపోయారు. జిల్లా కాంగ్రెస్ రాజకీయం కూడా ఈ ముగ్గురి చుట్టే తిరుగుతోంది.ఈ నేపథ్యంలో ఎంపీ అభ్యర్థి విషయంలోనూ ఇప్పుడు కొత్త పేర్లు వినిపిస్తున్నాయి. డిప్యూటీ సీఎం భట్టి సతీమణి మల్లు నందిని అధిష్టానం ఆదేశిస్తే ఎంపీగా పోటీ చేస్తాని చెబుతున్నారు. పార్లమెంట్ టికెట్ కోసం ఇప్పటి నుంచే ఆమె ప్రయత్నాలు ప్రారంభించినట్లు తెలుస్తోంది. పార్లమెంట్ పరిధిలోని పలు నియోజకవర్గాల్లో ప్రైవేట్ కార్యక్రమాల్లోనూ పాల్గొంటున్నారు నందిని. ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలని చాలా రోజుల నుంచి ఆమె ఆసక్తి చూపిస్తున్నారు. ఇప్పటికే అమ్మా ఫౌండేషన్ పేరిట విస్తృతంగా సామాజిక సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.మల్లు నందిని పొలిటికల్ ఎంట్రీ కోసం డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క కూడా చక్రం తిప్పుతున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అయితే.. కాంగ్రెస్ ఫైర్ బ్రాండ్ రేణుకా చౌదరి కూడా ఖమ్మం టికెట్ ను అంత ఈజీగా వదులుకునే అవకాశం లేదన్న చర్చ కూడా జిల్లా రాజకీయాల్లో వినిపిస్తుంది. గతంలో కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీని కలిసి ఖమ్మం లోక్ సభ స్థానం నుంచి పోటీ చేయాలని రేణుకా చౌదరి కోరారు. దక్షిణాది నుంచి పోటీకి సోనియా గాంధీ విముఖత చూపడంతో ఖమ్మం పార్లమెంట్ స్థానం నుంచి తానే పోటీ చేయాలని రేణుకా చౌదరి నిర్ణయించుకున్నారు.హైకమాండ్ మద్దతు కూడా తనకే ఉందన్న ధీమాలో రేణుకా చౌదరి ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో అభ్యర్థుల గెలుపు కోసం రేణుకా చౌదరి విస్తృతంగా పని చేశారు. తాను జిల్లా ఆడబిడ్డనని తనకే టికెట్ పక్కా అని ఆమె అనేకసార్లు చెప్పారు. అయితే.. ఖమ్మం ఎంపీ స్థానానికి ఇన్చార్జిగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి కాంగ్రెస్ పార్టీ బాధ్యతలు అప్పగించింది. దీంతో కాంగ్రెస్ ఈ ఇద్దరిలో ఒకరికి అవకాశం దక్కుతుందా? లేక కాంగ్రెస్ పార్టీ కొత్తగా మరొకరికి అవకాశం ఇస్తుందా? అన్న అంశం ఆసక్తికరంగా మారింది.

# ఈటెల వర్సెస్ రఘునందన్




మెదక్, డిసెంబర్ 30,:ఇద్దరు నేతలు ఆ పార్టీలో సీనియర్స్, కానీ ఎమ్మెల్యేలుగా పోటీ చేసి ఓడిపోయారు. ఇక ఇప్పుడు ఎంపీ సీట్ పై దృష్టి సారించారు. ఎంపీగా అయిన పోటీచేసి గెలవాలని తహ తహలాడుతున్నారు. అయితే ఆ ఇద్దరు నేతలు ఒకే ఎంపీ స్థానం పై కన్నేశారట. ఆ ఎంపీ టికెట్ కోసం ఎవరికి వారు పార్టీ అధిష్టానం వద్ద పైరవీలు మొదలు పెట్టారట.మెదక్ ఎంపీ సీట్‌కి భారీగా డిమాండ్ పెరిగిందని వార్తలు వస్తున్నాయి. అన్ని పార్టీల నేతలు టికెట్ కోసం విశ్వ ప్రయత్నం చేస్తున్నారట. అయితే కమలం పార్టీలో ఇద్దరు సీనియర్ లీడర్లు మాత్రం మెదక్ ఎంపీ టికెట్ కోసం గట్టి ప్రయత్నాలు మొదలు పెట్టారని తెలుస్తోంది. ఎలాగైనా టికెట్ దక్కించుకోవాలనే పనిలో బిజీగా ఉన్నారట. బీజేపీ పార్టీలో ఉన్న రఘునందన్ రావు, ఈటెల రాజేందర్ ఇద్దరు కీలక నేతలు మెదక్ ఎంపీ టికెట్‌ను ఆశిస్తున్నారట. ఇప్పటికే బీజేపీ పార్టీకి చెందిన ఢిల్లీ పెద్దలతో చర్చలు జరిపారట. ఈ ఇద్దరు నేతలు కూడా మొన్న జరిగిన ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేసి ఓడిపోయారు. ఈ నేపథ్యంలోనే మళ్లీ మెదక్ ఎంపీగా పోటీ చేయాలని బలంగా అనుకుంటున్నారట.రఘునందన్ రావు దుబ్బక బీజేపీ అభ్యర్థిగా,ఈటెల రాజేందర్ గజ్వెల్ బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. పోయిన చోటనే వెతకాలి అని సామెత ప్రకారం ఎక్కడో ఓడిపోయారో అక్కడే గెలిచి చూపించాలి అని ఈ టికెట్ ఆశిస్తూన్నారట. బీజేపీ పార్టీలో ఇద్దరు సీనియర్ లీడర్లు మెదక్ ఎంపీ టికెట్ అడగడంతో బీజేపీ అధిష్టానం కూడా కొంత అయోమయంలో పడిందట. ఎవరికి ఇవ్వాలో అర్థం కాక తలలు పట్టికుంటున్నారట బీజేపీ పార్టీ పెద్దలు. ఈటెల రాజేందర్ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై పోటీ చేసి ఓటమి పాలైన నేపథ్యంలో, తనకు ఎంపీగా అవకాశం ఇవ్వాలని, అక్కడి నుంచి గెలిచి చూపిస్తానని చెబుతున్నారని తెలుస్తోంది.ఇక రఘునందన్ కూడా గతంలో ఎంపీగా పోటీ చేసిన అనుభవం ఉంది కాబట్టి ఈసారి తనకు ఎంపీ టికెట్ ఇవ్వాలని కోరుతున్నారట. ఈ ఇద్దరు నేతలు ఇలా టికెట్ కోసం ప్రయత్నాలు మొదలు పెట్టారని తెలియగానే, మెదక్ పార్లమెంటు పరిధిలోని 7 నియోజకవర్గల బీజేపీ సీనియర్ లీడర్ల రహస్య సవేశం ఏర్పాటు చేసుకున్నారట. ఎంపీ ఎన్నికల్లో కొత్త వారికి టికెట్ ఇవ్వాలని, మొన్న జరిగిన ఎమ్మెల్యే ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన నేతలకు ఎంపీ టికెట్ ఇవ్వద్దు అని తీర్మానం చేసుకున్నారట. ఈ తీర్మానాన్ని పార్టీ పెద్దలకు కూడా ఇచ్చారట. ఇక రఘునందన్ రావు ఒక అడుగు ముందుకు వేసి తనకు మెదక్ ఎంపీ టికెట్ కన్ఫర్మ్ అవుతుంది. మీరు నాకు సపోర్ట్ చేయాలని కొంతమంది పార్టీ నేతలకు ఫోన్లు చేసి మరీ చెబుతున్నారట. ఈ విషయం తెలుసుకున్న ఈటెల రాజేందర్ కూడా తన ప్రయత్నాలను ఇంకా స్పీడప్ చేశారని సమాచారం.

# పెట్టుబడి సాయానికి నిరీక్షణ

## కరీంనగర్ జిల్లాలో 32శాతం మంది ఖాతాల్లోనే 'రైతుబంధు'

**రూ.177.98 కోట్లకు.. విడుదలైంది రూ.13.39 కోట్లు**

- అసలు సాయం అందుతుందా? లేదా? అన్న ఆందోళన



యాసంగి పెట్టుబడి సాయం కోసం రైతులు నిరీక్షిస్తున్నారు. రాష్ట్రంలో కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ సర్కారు ఈ సీజన్‌లో పాతసాయాన్ని యథావిధిగా రైతుల ఖాతాల్లో జమ చేస్తామని చెప్పినా రాష్ట్ర వ్యాప్తంగా చాలా మంది ఖాతాల్లో పడలేదు. రైతులు ఎదురుచూస్తున్నారు. కరీంనగర్ జిల్లాలో 32శాతం మంది రైతుల ఖాతాల్లోనే రైతుబంధు సాయం పడింది. జిల్లాకు రూ.177.28 కోట్లకుగాను 13.39కోట్లు విడుదలయ్యాయి. దీంతో పెట్టుబడి సాయం పడుతుందా? లేదా? అన్న గందరగోళంలో రైతులు ఉన్నారు. అధికారులు మాత్రం పడుతుందని రైతులకు సర్దిచెబుతున్నట్లు తెలిసింది.

**ప్రజాపాలన ప్రతినిధి:**

ముందుగా సన్నకారు రైతుల ఖాతాల్లో పెట్టుబడి సాయం నిధులు జమ చేస్తామన్న ప్రభుత్వ ప్రకటన చిన్న రైతుల్లో ఆశలు పెంచింది. అర్హులైన వారిలో 35శాతానికి మించి రైతుల ఖాతాల్లో నిధులు జమ కాలేదు. సాయం సమాచారం కోసం వ్యవసాయ అధికారుల కార్యాలయాలకు ప్రతిరోజూ వెళ్తున్నారు రైతులు. కొందరు ప్రయివేటు వ్యాపారుల వద్ద అప్పులు తెచ్చుకుంటున్న పరిస్థితి నెలకొంది. ఇప్పటికే నాట్లు వేసిన వరికి, మొలక దశలో ఉన్న మొక్కజొన్నకు ఎరువులు వేయాల్సి ఉందని తెలిపారు.

కరీంనగర్ జిల్లాలో రైతుబంధుకు అర్హులైన వారు 2,03,096 మంది ఉన్నారు. వీరందరికి ఒక్కో పంట కాలానికి ఎకరాకు రూ.5 వేల చొప్పున రూ.182 కోట్లు అవసరం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఈ యాసంగి సీజన్‌కుగాను లక్షా88వేల 518 మంది రైతుల వివరాల పరిశీలన పూర్తి చేయగా.. సర్కారు నుంచి రూ.177.98 కోట్లు విడుదల కావాల్సి ఉంది.

అయితే, మొదటి దశలో జిల్లాకు 76వేల 963 మంది రైతులకు సంబంధించి రూ.20.30కోట్లు విడుదల చేస్తున్నట్లు ఆన్‌లైన్ పోర్టల్‌లో చూపించారు. కానీ ఇంతవరకు 61వేల 800 మంది రైతుల ఖాతాల్లో మాత్రమే రూ.13.39కోట్లు జమ అయింది.

### రైతుబంధు వస్తేనే నాటు వేస్తా..!



రైతుబంధు వస్తేనే నాటు వేస్తా సారూ..!' అంటూ గంగాధర మండలం మంగపేట కు చెందిన దళిత రైతు నర్సయ్య మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ తో గోడు వెళ్లబోసుకున్నాడు. గురువారం ఓ శుభకార్యానికి వెళ్లిన ఆయన తిరుగు ప్రయాణంలో గంగాధర మండల సమీపంలో ఆగారు.. ఆ సమయం లో ఆయన దగ్గరికి వెళ్లిన నర్సయ్య రైతుబంధు సాయం ఆలస్యంపై ఆవేదన వ్యక్తం చేశాడు. 'మొన్న అమ్మిన వడ్ల పైసలతోనే మళ్లీ సాగుకు పెట్టుబడి పెట్టిన. రైతుబంధు సాయంపై ఆందోళనగా ఉంది..' అని చెప్పుకొచ్చిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అయింది.

మాజీ ఎంపీ వినోద్ కుమార్‌తో రైతు గోడు

### ఎన్ని ఎకరాలనే సమాచారం లేదు

రైతుబంధు నిధులు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రకారమే విడుదల అవుతున్నాయి. రైతుల ఖాతాల్లో జమ అవుతున్నాయి. అయితే ఎన్ని ఎకరాలున్న రైతులకు వేస్తున్నారో తెలియదు. జిల్లాలో అర్హుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేశాం. ఎన్ని ఎకరాలకు, ఎంత మంది రైతులకు సాయం అందిస్తున్నారనే సమాచారం మాకు లేదు.

వాసిరెడ్డి శ్రీధర్, కరీంనగర్ జిల్లా వ్యవసాయాధికారి

## ఎమ్మెల్యే కొడుకును తప్పించేందుకు సినీ స్కెచ్

హైదరాబాద్, డిసెంబర్ 30, :హైదరాబాద్ బేగంపేట్‌లోని ప్రజాభవన్ దగ్గర కారుతో బారికేడ్లను ధ్వంసం చేసిన కేసు విచారణలో కీలక విషయాలు బయటపడుతున్నాయి. ఈ కేసులో నిందితుడు మాజీ ఎమ్మెల్యే షకీల్ కుమారుడు సాహిల్‌గా గుర్తించారు. అంతేకాదు.. అతన్ని తప్పించేందుకు సినిమా తరహాలో పెద్ద ప్లాన్ వేశారు. నిందితుని తప్పించి... అతని డ్రైవర్‌ను ఇరికించారు. ఇందుకు ఇన్స్పెక్టర్ దుర్గారావు సహకరించినట్టు తేలింది. అయనపై సస్పెన్షన్ వేటు కూడా వేశారు ఉన్నతాధికారులు. అసలు నిందితుడు సాహిల్ ఎలా తప్పించుకున్నాడు..? అతని స్థానంలో డ్రైవర్‌ను ఎలా పెట్టారు..? ఇందులోఈనెల 23వ తేదీ అర్ధరాత్రి హైదరాబాద్ బేగంపేట్ ప్రజాభవన్ దగ్గర రోడ్డుప్రమాదం జరిగింది. ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ ప్రజాభవన్ దగ్గర కారుతో బారికేడ్లను ధ్వంసం చేశారు. ఈ ఘటన సంచలనం రేపింది. దర్యాప్తు చేపట్టిన పోలీసులు కారులో ఉన్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో అతను బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ కుమారుడు సాహిల్ అని గుర్తించారు. అంతే... ఆ తర్వాత కథ మొత్తం మార్చేశారు. ప్రమాదం జరిగిన రోజున రాత్రి విధుల్లో ఉన్న ఇన్‌స్పెక్టర్ దుర్గారావు ఉన్నారు. ర్యాష్ డ్రైవింగ్ చేసిన కారు ఉన్న సాహిల్‌ను పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చారు. అతన్ని కానిస్టేబు అప్పగించి... పక్కనే ఉన్న ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌కు బ్రీత్‌ఎనలైజర్ పరీక్ష కోసం పంపారు. బ్రీత్ అనలైజర్‌తో పరీక్షించగా.. ఫుల్లుగా మద్యం తాగినట్లు తెలిసింది. అయితే మాజీ ఎమ్మెల్యే షకీల్ ఒత్తిడితో సాహిల్‌ను తప్పించేందుకు పోలీసులు పక్కా ప్లాన్ చేశారు. బ్రీత్ అనలైజర్ పరీక్షల తర్వాత... నిందితుడు అక్కడి నుంచి పంపేశాడు. అతని స్థానంలో డ్రైవర్‌పై కేసు పెట్టారు. విషయం సోషల్ మీడియాలో వైరల్ కావడం... ఉన్నతాధికారులు విచారణ వేయడంతో... సాహిలే తప్పించుకుని పారిపోయాడని కథ అల్లారు. బ్రీత్ అనలైజర్ పరీక్ష తర్వాత సాహిల్ తప్పించుకొన్నాడని.. అప్పటికే బయటు ఉన్న కారులో ఎక్కి ఇంటికి వెళ్లిపోయాడు. ఆ తర్వాత... తన డ్రైవర్‌ను తన స్థానంలో పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌కు పంపాడు. అతడితో ప్రమాద సమయంలో తానే కారు నడిపినట్టు వాంగ్మూలం ఇప్పించేలా ఒత్తడి చేశాడని పోలీసులు చెప్తున్నారు. అందుకే సాహిల్ డ్రైవర్‌ను అరెస్ట్ చేసి కేసు పెట్టామని తెలపారు. పోలీస్ కమిషనర్ వెస్ట్‌జోన్ డీసీపీ దర్యాప్తు చేయించగా... అసలు విషయం బయటపడింది. ప్రజాభవన్ నుంచి పంజాగుట్ట పోలీస్ స్టేషన్ వరకు ఉన్న సీసీటీవీ ఫుటేజీని పరిశీలించారు ఉన్నతాధికారులు. స్టేషన్‌లోని కెమరాల ఫుటేజీని చూశాక.. సాహిల్‌ను స్టేషన్‌కు తీసుకెళ్లినట్లు గుర్తించారు. ఉద్దేశపూర్వకంగా సాహిల్‌ను తప్పించినట్లు నిర్ధారించారు డీసీపీ. ఆ రిపోర్ట్‌ను పోలీస్ కమిషనర్ ఇచ్చారు. దాంతో పంజాగుట్ట సీఐ దుర్గారావు, యాఎ విజయ్‌కాంత్‌ను సస్పెండ్ చేశారు. ఈ కేసు ఎక్కడ తన వరకు వస్తుందోనని ముందే పసిగట్టిన సాహిల్.. దేశం విడిచిపారిపోయాడు. ముంబై మీదుగా దుబాయ్ వెళ్లినట్లు తెలుస్తోంది. దాంతో అలర్టయిన పోలీసులు.. అతడిని రప్పించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే లుకౌట్ నోటీసులు జారీ చేశారు. రిమాండ్ రిపోర్ట్‌లో సాహిల్‌ను ఏ1గా చేర్చారు. అంతేకాదు సాహిల్ గతంలో ఏం నేరాలు చేశాడన్న దానిపైనా పోలీసులు ఆరా తీస్తున్నారు. గత ఏడాది మార్చిలో జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 45లో అర్ధరాత్రి కారు ఢీకొట్టిన ఘటనలో చిన్నారి చనిపోయింది. ముగ్గురు గాయపడ్డారు. ప్రమాదానికి గురైన ఆ కారు ఎమ్మెల్యే షకీల్‌దే. ప్రమాదం జరిగినప్పుడు సాహిల్ కారులోనే ఉన్నా.. డ్రైవింగ్ సీట్లో వేరేవాళు ఉన్నట్టు కేసు నమోదైంది. ఇప్పుడు ఆ కేసు వివరాలను కూడా పరిశీలిస్తున్నారు వెస్ట్ జోన్ డీసీపీ.

## 3 నుంచి పార్లమెంట్ ఎన్నికలకు ప్లాన్

హైదరాబాద్, డిసెంబర్ 30, :పార్లమెంట్ ఎన్నికల కోసం బీఆర్ఎస్ పూర్తి స్థాయిలో సమాయత్తమవుతుంది. అసెంబ్లీ ఎన్నికల్లో సత్తా చాటలేకపోయినా.. పార్లమెంట్ ఎన్నికల్లో తమ సత్తా చాటేందుకు బీఆర్ఎస్ సిద్ధమవుతుంది. అందుకోసం జనవరి మూడో తేదీ నుంచి బీఆర్ఎస్ పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా సన్నాహక సమావేశాలు నిర్వహించనుంది. బీఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్ ఆదేశాల మేరకు తెలంగాణ భవన్ వేదికగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు, పార్టీ సెక్రటరీ జనరల్ కే. కేశవరావు, మాజీ మంత్రులు హరీష్ రావు, కడియం శ్రీహరి ఇతర సీనియర్ నేతల సమక్షంలో ఈ రివ్యూలు జరగనున్నాయి. కేసీఆర్‌కు తుంటి ఆపరేషన్ జరగడంతో ఇంకా కోలుకోలేదు. అందుకే కేటీఆర్ అధ్యక్షతన సమావేశాలు జరగనున్నాయి. రెండు విడతల్లో ఈ సమావేశాలు జరగనున్నాయి. ఇందులో భాగంగా జనవరి 3వ తేదీ నుంచి 12వ తేదీ వరకు సమీక్షలు కొనసాగుతాయి. సంక్రాంతి పండుగ కారణంగా మధ్యలో మూడురోజుల విరామమిచ్చి, మిగిలిన నియోజకవర్గాల సన్నాహక సమావేశాలను సంక్రాంతి తరువాత పార్టీ కొనసాగించనున్నది. జనవరి 3న ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంతో సన్నాక సమావేశాలు షురూ అవుతాయిఇందులో భాగంగా జనవరి 3 నుంచి పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా సన్నాహక సమావేశాలను నిర్వహించనున్నది. బీఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్ ఆదేశాల మేరకు తెలంగాణ భవన్ వేదికగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, కే కేశవరావు, మాజీ స్పీకర్ ంమధుసూధనాచారి, మాజీ మంత్రులు హరీష్ రావు, కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాస్ రెడ్డి, జగదీష్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, నిరంజన్ రెడ్డి తదితర ముఖ్యనాయకులు ఈ సమావేశాలను నిర్వహించనున్నారు. రెండు విడతల్లో ఈ సమావేశాలు జరగనున్నాయి. జనవరి 3 నుంచి 12 వరకు తెలంగాణ భవన్?లో పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా సమీక్షలు కొనసాగుతాయని పార్టీ వర్గాలు తెలిపాయి. సంక్రాంతి పండుగ నేపథ్యంలో.. మధ్యలో మూడురోజుల విరామమిచ్చి, అ తరువాత మిగిలిన నియోజకవర్గాల సన్నాహక సమావేశాలను కొనసాగించనున్నారు.


పార్లమెంట్ నియోజకవర్గాలు.. సమావేశాల తేదీలు

3న ఆదిలాబాద్
4న కరీంనగర్
5న చేవెళ్ల
6న పెద్దపల్లి
7న నిజామాబాద్
8న జహీరాబాద్
9న ఖమ్మం
10న వరంగల్,
11న మహబూబాబాద్
12న భువనగిరి
సంక్రాంతి తరువాత..
16న నల్గొండ
17న నాగర్ కర్నూలు
18న మహబూబ్ నగర్
19న మెదక్
20న మల్కాజ్ గిరి
21 సికింద్రాబాద్, హైదరాబాద్

వీరందరికీ ఆహ్వానం..

ఈ సమావేశాలకు ఆయా పార్లమెంట్ పరిధిలోని వంంఖ్యలందరినీ ఆహ్వానించనున్నారు. పార్లమెంట్ నియోజకవర్గాల ఎంపీలు, పార్లమెంట్ పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, ఎంఎల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు, జడ్పీ చైర్మన్లు, మాజీ చైర్మన్లు, నగర మేయర్లు, మాజీ మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు, మాజీ చైర్మన్లు, వివిధ కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు, నియోజకవర్గాల ఇంచార్జీలు, జిల్లాపార్టీ అధ్యక్షులతో పాటు ముఖ్యనేతలు సమావేశాలకు హాజరవుతారు. తెలంగాణ భవన్ లో జరిగే ఈ సమావేశాల్లో వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించనున్నారు. మీటింగ్ కు హాజరయ్యే ముఖ్యనేతల అభిప్రాయాలు తీసుకుని పటిష్టమైన కార్యాచరణను రూపొందించనున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం స్వల్ప ఓట్ల శాతం తేడాతోనే అనేక సీట్లు చేజారిన నేపథ్యంలో.. వాటిపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా జరగబోతున్న ఈ సమీక్షల అనంతరం ప్రజాక్షేత్రంలో ప్రచారపర్వాన్ని బలంగా నిర్వహించేందుకు కూడా పార్టీ యంత్రాంగం కసరత్తు చేస్తోంది.

## ప్రతి ఒక్కరూ ప్రజా పాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి: మున్సిపల్ చైర్మన్




మధిర డిసెంబర్ 30 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో 15వ వార్డులో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా స్థానిక రామాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మొండితోక లత పాల్గొని ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభయ హస్తం ప్రజాపాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి: మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత ఆమె కోరారు15వ వార్డ్ రామాలయం సమీపంలో వార్డ్ కౌన్సిలర్ కోన ధని కుమార్ అధ్యక్షత వహిస్తూ ప్రజాపాలన కార్యక్రమమును ప్రారంభించిన మున్సిపల్ చైర్పర్సన్ మొండితోక లత ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, గృహజ్యోతి, చేయూత ఐదు గ్యారెంటీ పథకాలకి సంబంధించి అర్హులైన పేదల నుండి ఒకే దరఖాస్తు ద్వారా దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుంది, కావున 15వ వార్డు ప్రజలు ఈ కార్యక్రమమును సద్వినియోగం చేసుకోగలరని తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో 17వార్డ్ కౌన్సిలర్ మునుగోటి వెంకటేశ్వరావు ,మునిసిపల్ కమీషనర్ రమాదేవి , ఎర్రగుంట రమేష్ , మునిసిపల్ ఆరేరాము , హెల్త్ అసిస్టెంట్ రేవతి,వార్డ్ ఆఫీసర్స్, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 14వ డివిజన్లో ప్రజా పాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి: వార్డు కౌన్సిలర్



మధిర డిసెంబర్ 29 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో ప్రజా పాలన కార్యక్రమాన్ని పరిశీలించిన 14 వార్డు మున్సిపాలిటీ కౌన్సిలర్ వంకాయలపాటి నాగేశ్వరరావు బాబు 15 వార్డు కౌన్సిలర్ కోన ధని కుమార్తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి ఆరు గ్యారెంటీ పథకాల అమలు కార్యక్రమంలో భాగంగా ప్రజా పాలన కార్యక్రమంలో ఈరోజు 14వ డివిజన్ షాది ఖానా యందు ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించటం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి మున్సిపాలిటీ కౌన్సిలర్ వంకాయలపాటి వెంకట నాగేశ్వరరావు బాబు కౌన్సిలర్ లికోనాధని కుమార్‌లి మరియు డివిజన్ కమిటీ కాంగ్రెస్ నాయకులు ఆళ్లకృష్ణ, తోట సాయి, సందీప్ మొదలగు వారు పాల్గొన్నారు

